మనం
కృష్ణా / గుంటూరు
ఎన్టీఆర్ - బాపట్ల - పల్నాడు
మంగళవారం | 20 | అక్టోబర్ | 2026 | పేజీలు:12

# ఎన్నికల విధులకు గైర్హాజరైన ఉద్యోగులను సస్పెన్షన్ చేస్తాం



5 లో

- మున్సిపాలిటీలు, ఎం.పి.టీ.సీ, పంచాయతీ ఎన్నికలకు సిబ్బంది వారే
- ఎన్నికల విధులకు గైర్హాజరు అయ్యే ఉద్యోగుల క్రమ శిక్షణా చర్యలు
- జిల్లా ఎన్నికల అధికారి సి.యం.సాయికాంత్



# స్వేచ్ఛాయుత ఎన్నికల నిర్వహణలో భాగస్వాములుకండి

స్థానిక సంస్థల ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరంగా చర్యలు

జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ

పి.మీరాహుస్సేన్ ఖాన్

ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్నందున రాజకీయ పార్టీలు, అభ్యర్థులు నిబంధనలను కచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా.జి.లక్ష్మీశ స్పష్టం చేశారు. జిల్లా కలెక్టరేట్లోని ఏవీఎస్ రెడ్డి సమావేశ మందిరంలో సోమవారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన సమావేశమయ్యారు.

-విజయవాడ, మనంబ్యూరో చీఫ్

3 లో



ఉండవల్లి నివాసానికి చేరుకున్న సీఎం లాల్దుహో మాకు స్వాగతం పలికిన మంత్రి నారా లోకేష్ లాల్దుహోమాను శాలువాతో సత్కరించి ప్రత్యేక జ్ఞాపికను బహూకరించిన మంత్రి లోకేష్అనంతరం ముఖ్య మంత్రి లాల్దుహోమాతో మర్యాదపూర్వకంగా భేటీ అయిన మంత్రి లోకేష్ పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు రాష్ట్రానికి వచ్చిన మిజోరం సీఎం లాల్దుహోమా

## కృష్ణా జిల్లాలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు

# నోటిఫికేషన్ జారీ



- జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి
- అక్టోబర్ 21వ తేదీ నుంచి అక్టోబర్ 23 వరకు నామినేషన్ల స్వీకరణ
- నవంబర్ 3న పోలింగ్, 5న ఓట్ల లెక్కింపు
- జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డీకే బాలాజి

8 లో

## ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ సమక్షంలో వైఎస్ఆర్సీపీని వీడి టీడీపీలో చేరిన 10 కుటుంబాలు



**జగ్గయ్యపేట, అక్టోబర్ 19 మనం న్యూస్:** జగ్గయ్యపేట మండలం షేర్ మహమ్మద్ పేట గ్రామానికి చెందిన కూచిపూడి సుధాకర్ కుటుంబంతో పాటు ఎస్సీ కాలనీకి చెందిన మొత్తం 10 కుటుంబాలు వైఎస్ఆర్సీపీ ని వీడి తెలుగుదేశం పార్టీలో చేరాయి. సోమవారం సాయంత్రం గ్రామ పార్టీ అధ్యక్షులు షేక్ సుభాని ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో, శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) పార్టీలో చేరిన వారికి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. కూచిపూడి సుధాకర్ ,చిట్టిబాబు,ఆనంద్ బాబు, శ్రీకాంత్ ,భార్గవ్,భరత్ ప్రభాకర్, మాడుగుల కోటేశ్వరరావు,ప్రవీణ్ ,దేవ కరుణ,మేరీ,శోభారాణి, గౌతమి ,బుజ్జి,బిందు తదితరులు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తాతయ్య మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, గ్రామాల్లో అమలు చేస్తున్న వివిధ గ్రామాభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు, పేదలకు అందిస్తున్న సేవలను గుర్తించి వారు పార్టీ మారడం జరిగిందని అన్నారు. పార్టీలో చేరిన వారికి భవిష్యత్తులో ఎటువంటి అవసరం ఉన్నా అండగా నిలిచి ఆదుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ నేతలు ప్రముఖులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ సేనలో సామినేని దంపతులు

**జగ్గయ్యపేట అక్టోబర్ 19 మనం న్యూస్:** నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మహార్నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని మహిషాసుర మర్దనిగా దర్శనమిస్తున్న జగన్మాత కనకదుర్గ అమ్మవారిని ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను, సతీమణి సామినేని విమల భాను, లు కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నేతలు బాడిత



శంకర్ ,అజయ్ కుమార్ వర్మ ,సామినేని రాము ,రాజా నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నం కృష్ణ ప్రసాద్ వారి ఇంట విష్ణు సహస్రనామ పారాయణ



**జగ్గయ్యపేట అక్టోబర్ 19 మనం న్యూస్:** ప్రతిరోజు ఇంటింటా విష్ణు సహస్రనామ పారాయణ కార్యక్రమంలో భాగంగా 83వ రోజు సోమవారం ఆర్యవైశ్య ప్రముఖులు, వాసవి క్లబ్ నేత చిన్నం వెంకట కృష్ణ ప్రసాద్ నివాసంలో విష్ణు సహస్రనామ పారాయణ కార్యక్రమాన్ని నిర్వహించారు. భగవత్ రామానుజ గోష్టి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో గోష్టి సభ్యులు, మహిళలు పాల్గొని విష్ణు సహస్ర నామ పారాయణ చేశారు. ఈ సందర్భంగా స్వామికిప్రత్యేక పూజలను నిర్వహించి విష్ణు సహస్రనామం యొక్క వైశిష్టాన్ని వివరించారు.

## జగ్గయ్యపేటలో మున్సిపల్ చైర్మన్ అభ్యర్థుల15నామినేషన్లు ఓకే



**జగ్గయ్యపేట అక్టోబర్ 19 మనం న్యూస్:** జగ్గయ్యపేట మున్సిపాలిటీకి జరగనున్న ఎన్నికలకు సంబంధించి చైర్మన్ అభ్యర్థులు గా దాఖలు చేసిన15 మంది నామినేషన్లు సక్రమంగానే ఉన్నట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. నామినేషన్ల పరిశీలన సందర్భంగా సోమవారం అభ్యర్థుల సమక్షంలోనే నామినేషన్లను పరిశీలించి అన్ని సక్రమంగా ఉన్నట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీ నుంచి నరేంద్రుల విని త, శ్రీరామ్ సూర్యకాంతం, ఆచంట సునీత, నామినేషన్లను దాఖలు చేశారు. అలానే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి షేక్ హాఫీ జున్నీస, షేక్ హాఫీజుల్లా, పసుపులేటి చంద్రకళ, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుంచి దగ్గుపాటి దివ్య, బీఎస్పీ పార్టీ నుంచి అలాసపురి మాధవి, జనసేన పార్టీ నుంచి పెద్దాపురపు సౌభాగ్యం, బీసీవైపి పార్టీ నుంచి తూమాటి శివలీల, స్వతంత్ర అభ్యర్థులుగా డాక్టర్ బొజ్జ సౌమ్య, చెక్క వెంకట నాగ వరలక్ష్మి, వనం హరిణి, అతిరాజు వెంకటలక్ష్మి, ముసిని ఉమా ల నామినేషన్లు సక్రమంగా ఉన్నట్లు అధికారులు ప్రకటించారు.

## హిందూ ధర్మం లో చండీ యాగం లేదా చండీ హోమం అత్యంత శక్తివంతమైన విశిష్ట మైన వైదిక క్రతువు



**వీరులపాడు అక్టోబర్ 19, మనం న్యూస్ :** దసరా నవరాత్రులను పురస్కరించుకొని జుజ్జూరు దత్త క్షేత్రంలో అమ్మవారి అలంకారాలు నిర్వహిస్తున్నారు నిర్వాహకులు. శ్రీ యజ్ఞ నారాయణ శాస్త్రి గారి ఆధ్వర్యంలో శ్రీ కానురు లక్ష్మణ్ సాయి, శ్రీ పిరాట్ల మూర్తి తదితరులు ఆదివారం ఉదయం శ్రీ దత్త క్షేత్రంలో చండీయాగం నిర్వహించారు. శ్రీ యనమదల శివ సాయి తన స్పష్టమైన మంత్ర పఠనం,.....యాగ నిర్వాహణ అవసరం,.....ప్రతీ అద్యాయానికి మద్య, అమ్మవారిని స్తుతిస్తూ ప్రత్యేక గీతాలను ఆలపిస్తూ...యాగం విశిష్టత గురించి వివరిస్తూ, క్రతువు నిర్వహించారు. చండీ యాగం (లేదా చండీ హోమం) లో మొత్తం 13 అధ్యాయాలు ఉంటాయి. ఈ యాగంలో మార్కండేయ పురాణానికి చెందిన దేవీ మహాత్మ్యం (దీనినే దుర్గా సప్తశతి లేదా చండీ పాఠ్ అని కూడా అంటారు) లోని 700 శ్లోకాలను పఠిస్తూ హోమం నిర్వహిస్తారు. ఈ 700 శ్లోకాలు 13 అధ్యాయాలుగా విభజించబడి, మూడు ప్రధాన భాగాలుగా (చరిత్రలుగా) ఉంటాయి: 1. ప్రథమ చరిత్ర (1వ అధ్యాయం): మహాకాళి రూప వర్ణన, మధుకైటభ సంహారం. 2. మధ్యమ చరిత్ర : మహాలక్ష్మి రూపం, మహిషాసుర సంహారం. 3. ఉత్తమ చరిత్ర : మహాసరస్వతి రూపం, శుంభ-నిశుంభుల సంహారం, దేవి స్తుతులు. యాగ ప్రక్రియలో ఈ 13 అధ్యాయాలలోని ప్రతి మంత్రానికి ఆహుతులు ఇస్తూ పూర్ణాహుతితో క్రతువును ముగిస్తారు. ఆదిశక్తి స్వరూపిణి ఐనా దుర్గాదేవి (చండీ దేవి) ని ప్రసన్నం చేసుకోవడానికి ఈ యాగం చేస్తారు. మార్కండేయ పురాణం లో వ్యాస మహర్షి రచించిన 700 శ్లోకాల నూాడి దుర్గా సప్తశతి మంత్రాలతో ఈ యాగం నిర్వహిస్తారు. నవాక్షరీ వంటి ప్రత్యేక మంత్రాల ను జపిస్తూ ఈ యాగం చేశారు. దేవతల రక్షణార్ధం, రాక్షసులను సంహారొంచమే దుర్గా సప్తశతి. ఇందులో ప్రతి ఆద్యాయానికి ఒకసారి యజ్ఞ గుండంలో పలు రకాలైన యజ్ఞ ద్రవ్యాలను సమర్పించడం, దత్త క్షేత్రం లో విశేషం. దత్త క్షేత్రం నిర్వాహకులు శ్రీ యజ్ఞ నారాయణ శాస్త్రి గారు అమ్మవారికి పూర్ణాహుతి వైభవంగా నిర్వహించారు. శ్రీ యనమదల ప్రసాద్ గారి నీరాజనం పాటతో చండి యాగం పరిసమాప్తం అయింది. శరన్నవరాత్రిలను పురస్కరించుకుని దత్త క్షేత్రంలో అమ్మవారిని ఈ రోజు కనకదుర్గాదేవి అలంకారం వైభవంగా అలంకరించారు మహిళా మణులు.

## దుర్గ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన తెలుగుదేశం చైర్మన్ అభ్యర్థి నరేంద్రుల వినీత

**జగ్గయ్యపేట అక్టోబర్ 19 మనం న్యూస్:** పట్టణంలో వార్డులో ఏర్పాటుచేసిన దుర్గ అమ్మవారి ని కూటమి బలపరిచిన తెలుగుదేశం చైర్మన్ అభ్యర్థి నరేంద్రుల వినీత దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని 19వ వార్డు , 20వ వార్డుల సమీపంలో కనక దుర్గ అమ్మవారి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన దుర్గ అమ్మవారిని తెలుగుదేశం పార్టీ చైర్మన్ అభ్యర్థి నరేంద్రుల వినీత దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో 20వ వార్డు తెలుగుదేశం అభ్యర్థి సంగెపు బుజ్జి బాబు, 19 వ వార్డు జనసేన అభ్యర్థి జాన్ బాషా, 19, 20 వార్డులకు సంబంధించి పలువురు ప్రముఖులు ,పెద్ద సంఖ్యలో మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## నాయకుల పోరాటానికి దిగొచ్చిన జిల్లా యంత్రాంగం



### పామర్రు ఎంపీటీసీ సీరియల్ తప్పులపై వెనక్కి తగ్గిన అధికారులు!

**మచిలీపట్నం, అక్టోబర్ 19(మనం ప్రత్యేక ప్రతినిధి ):** అధికారుల పక్షపాత వైఖరి, ఘోరమైన నిర్లక్ష్యంపై నియోజకవర్గ కేంద్రమైన పామర్రు లో ప్రతిపక్ష పార్టీ నేతలతో సాగిన రాజీలేని పోరాటం చివరకు విజయం సాధించింది. పామర్రు మండలంలో ఎంపీటీసీ సెగ్మెంట్ల సీరియల్ నంబర్లను ఇష్టారాజ్యంగా మారుస్తూ, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా అధికారులు తయారు చేసిన ఓటర్ల జాబితాపై రాజకీయ నేతలు చేసిన ఆందోళనతో జిల్లా యంత్రాంగం మెడలు వంచింది.

### పనికిమాలిన జాబితాతో గందరగోళం – నిలదీస్తేనే దిగొచ్చిన అధికార గణం

గత 2021 ఎన్నికల్లో సక్రమంగా ఉన్న ఎంపీటీసీ స్థానాలను, ప్రస్తుత ఎన్నికల్లో కుట్రపూరితంగానో లేదా దారుణమైన అసమర్థతతోనో 1 తర్వాత 3, 4,5 ఆ తర్వాత 2వ నంబర్ చివరన వేస్తూ తారుమారు చేశారు. దీనిపై వైసీపీ శ్రేణులు మరియు స్థానిక అభ్యర్థులు ఎంపీడీఓను ఆఫీసులోనే నిలదీసి, ఊరుకునేది లేదని హెచ్చరించడంతో కలెక్టర్ ఆదేశాలతో జెడ్పీ సీఈఓ సోమవారం పామర్రులో అత్యవసర సమావేశం ఏర్పాటు చేయక తప్పలేదు. నేతల గట్టి నిలదీతతో కంగారుపడిన అధికారులు, చివరకు తప్పు ఒప్పుకుంటూ గతంలో (2021) ఏ విధంగా ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయో, అదే విధంగా పామర్ల గతంలో మాదిరే పాత సెగ్మెంట్లను ఖరారు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.

### అసమర్థ పాలనపై స్థానికుల ఆగ్రహం

అసలు ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే ముందే ఈ జాబితాలను పారదర్శకంగా ఎందుకు పరిశీలించలేదని చదువుకున్న పౌరులు ప్రశ్నిస్తున్నారు. నాయకులు రోడ్డెక్కి నిలదీస్తే తప్ప కదలని ఇలాంటి అధికారుల తీరుపై తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఏది ఏమైనా, క్షేత్రస్థాయిలో నాయకులు, కార్యకర్తలు చూపిన పట్టుదల వల్లే పామర్రు ఎంపీటీసీ స్థానాలు పూర్వపు స్థితికి వచ్చాయని, ఇది ప్రజాస్వామ్య పోరాట విజయమని స్థానికులు స్పష్టం చేస్తున్నారు.

# స్వేచ్ఛాయుత ఎన్నికల నిర్వహణలో భాగస్వాములుకండి




**స్థానిక సంస్థల ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరంగా చర్యలు**

**జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ**

**విజయవాడ: అక్టోబర్ 19,(మనం ప్రతినిధి):** ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్నందున రాజకీయ పార్టీలు, అభ్యర్థులు నిబంధనలను కచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా.జి.లక్ష్మీశ స్పష్టం చేశారు. జిల్లా కలెక్టరేట్లోని ఏవీఎస్ రెడ్డి సమావేశ మందిరంలో సోమవారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన సమావేశమయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రవర్తనా నియమావళి, ఎన్నికల వ్యయ పరిమితులు, లెక్కల నమోదు, ప్రచార మాధ్యమాల ద్వారా చేసే ఖర్చుల నిబంధనలను ఈ సందర్భంగా సమగ్రంగా వివరించారు.ఎన్నికల నియమావళిని ఉల్లంఘించే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు ఉంటాయన్నారు. శాంతియుతంగా, పారదర్శక వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను పూర్తి చేసేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ముందస్తు చర్యలు చేపట్టిందన్నారు. స్వేచ్ఛాయుత ఎన్నికల నిర్వహణకు రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులు, ఓటర్లు ఎన్నికల యంత్రాంగానికి పూర్తిస్థాయిలో సహకరించాలన్నారు. కులం, మతం, భాష లేదా ప్రాంతం ప్రాతిపదికన ఓట్లు అడగడం తీవ్రమైన నేరంగా పరిగణించబడుతుంద న్నారు. వర్గాలు లేదా మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడానికి వీల్లేదని నష్టం చేశారు. ప్రత్యర్థి అభ్యర్థుల వ్యక్తిగత జీవితాలపై అసత్య ఆరోపణలు, దూషణలకు పాల్పడకూడదన్నారు. అధికారుల ముందస్తు అనుమతి లేకుండా ఫ్లెక్సీలు, బ్యానర్లు, కటౌట్లు ఏర్పాటు చేస్తే కేసులు నమోదు చేస్తారని తెలిపారు. ప్రైవేటు భవనాలు, స్థలాల్లో ప్రచార సామగ్రి ఏర్పాటుకు యజమాని లిఖితపూర్వక అనుమతి పత్రం తప్పనిసరని, దీనిపై ఎన్నికల అధికారులకు ముందస్తు సమాచారం ఇవ్వాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన ప్రచార సామగ్రిని వెంటనే తొలగించడంతో పాటు బాధ్యులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ వాహనాలు, నిధులను ఎన్నికల ప్రచారానికి ఉపయోగించడంపై పూర్తి నిషేధం అమలులో ఉంటుందన్నారు. ప్రభుత్వ లేదా ఎయిడెడ్ విద్యాసంస్థల భవనాలు, ప్రాంగణాలను ఎన్నికల ప్రచారాలకు వినియోగించరాదన్నారు. బహిరంగ సభలు, లౌడ్ స్పీకర్ల వేళలు, బహిరంగ సభలు, నిరసన ప్రదర్శనలు, ర్యాలీలు, ఊరేగింపులు నిర్వహించడానికి ఎన్నికల అధికారుల నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరని తెలిపారు. అనుమతి పొందిన లౌడ్ స్పీకర్లను కేవలం ఉదయం 6:00 గంటల నుండి రాత్రి 10:00 గంటల మధ్య మాత్రమే ఉపయోగించాల న్నారు. రాత్రి 10:00 గంటల తర్వాత మైకుల వినియోగం నిషిద్ధం అన్నారు. ఓటర్లను ప్రభావితం చేసేందుకు నగదు, మద్యం, బహుమతులు లేదా ఇతర వస్తువుల పంపిణీకి పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటారన్నారు. ప్రలోభాల నిరోధానికి జిల్లా వ్యాప్తంగా నిఘా బృందాలు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తాయన్నారు.

### ఎన్నికల వ్యయ పరిమితులు – లెక్కల నమోదు

అభ్యర్థులు రోజువారీ ప్రచార వ్యయ రికార్డులను పక్కాగా నమోదు చేస్తూ, ఎన్నికల కమిషన్ నిర్ణయించిన పరిమితికి లోబడి మాత్రమే ఖర్చు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ అభ్యర్థి ఖర్చు పరిమితి రూ. 25 లక్షలు, వార్డు మెంబర్ ఖర్చు పరిమితి రూ.10 లక్షలు, మున్సిపాలిటీలు చైర్పర్సన్ ఖర్చు పరిమితి: రూ. 20 లక్షలు, వార్డు మెంబర్ ఖర్చు పరిమితి రూ.7.50 లక్షలు, నగర పంచాయితీలు చైర్పర్సన్ ఖర్చు పరిమితి రూ.10 లక్షలు, వార్డు మెంబర్ ఖర్చు పరిమితి రూ.5 లక్షలు మించరాదన్నారు.ఈ సమావేశంలో ఐ.ఎన్.సి ప్రతినిధి బొర్రా కిరణ్, ఎఎపి ప్రతినిధి పి.హరి కృష్ణ, సిపిఐ(ఎం) ప్రతినిధి ఎన్.సి.హెచ్ శ్రీనివాస్, వైఎస్ఆర్సిపి ప్రతినిధులు పి.రాజశేఖర్, వి.యశోధర్ , టీడీపీ ప్రతినిధి యదుపాటి రామయ్య , జిల్లా రెవెన్యూ అధికారి ఎం.లక్ష్మీ నరసింహం, జిల్లా పరిషత్ సీఈఓ పి.సుశీల, జిల్లా పంచాయతీ అధికారి సీతా మహాలక్ష్మి, విజయవాడ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ ఎ.రవీంద్రరావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

**బిజెపి రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి**



**మార్కాపురం,అక్టోబర్,19,(మనం న్యూస్):** విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రజలు, నేతలు , కార్యకర్తలకు బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. దుర్గామాత ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, సిరిసంపదలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. చెడు మీద మంచి సాధించిన విజయానికి ప్రతీకగా విజయదశమి పండుగను దేశవ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని ఆయన పేర్కొన్నారు. దుర్గామాత మహిషాసురుడిపై సాధించిన విజయం ధర్మానికి, సత్యానికి, న్యాయానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. ఈ పర్వదినం ప్రతి ఒక్కరిలో ధైర్యం, ఆత్మవిశ్వాసం, సేవాభావాన్ని పెంపొందించాలని, సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి, అధర్మంపై ధర్మం సాధించిన విజయ స్ఫూర్తితో ప్రజలంతా అభివృద్ధి, సంక్షేమం దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్లో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రజలు అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యతనిచ్చే ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు మద్దతుగా నిలవాలని డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో స్థానిక సంస్థలు కీలక పాత్ర పోషిస్తాయని, గ్రామాలు, పట్టణాల సమగ్ర అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని పేర్కొన్నారు. విజయదశమి స్ఫూర్తితో నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేస్తూ ప్రజల విశ్వాసాన్ని చూరగొనాలని, ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డాక్టర్ ఏలూరి కోరారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న కూటమి



**ప్రచారంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ సౌమ్య, చైర్మన్ అభ్యర్థి శాఖమూరి వంశీధర్**

**నందిగామ, అక్టోబర్ 19,మనం న్యూస్:** నందిగామ పురపాలక సంఘ ఎన్నికల ప్రచారంలో కూటమి దూకుడు పెంచింది. ఒకటి, రెండు వార్డుల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, కూటమి చైర్మన్ అభ్యర్థి శాఖమూరి వంశీధర్ పాల్గొన్నారు. ఇంటింటికీ తిరుగుతూ కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను కోరారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ ప్రచార కార్యక్రమంలో కూటమి నాయకులు, వార్డు అభ్యర్థులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వార్డుల్లో ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది.

# మహిషాసుర మర్దనీ దేవి కరుణించవమ్మా



**జగన్మాత నామస్మరణతో మారుమోగిన దేవాలయాలు**

**నందిగామ,అక్టోబర్ 19,మనం న్యూస్:** దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు 9వ రోజు సోమవారం జగన్మాత మహిషాసుర మర్దిని దేవిగా భక్తులకు దర్శనమిచ్చింది. నందిగామ మండలం అంబరుపేట గ్రామంలో వేంచేసిన శ్రీ సత్తెమ్మ తల్లి ఆలయంలో శ్రీ సత్తెమ్మ తల్లి అమ్మవారు మహిషాసుర మద్దినీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చింది. ఆలయ ఈవో పీవీకే సీతారావమ్మ, ఆలయ కమిటీ చైర్మన్ మంచాల మాధవరావు, ధర్మకర్తల మండల సభ్యుల పర్యవేక్షణలో ఆలయ అర్చక స్వాముల నందిగామ సుబ్బారావు శర్మ, బాల కోటేశ్వర శర్మ, రఘునాథ శర్మ అవధానుల ఆధ్వర్యంలో శ్రీ సత్తెమ్మ తల్లి అమ్మవారికి మహిషాసుర మర్దినీ దేవి గా ప్రత్యేక అలంకరణలు, విశేష కుంకుమార్చనలు, మూలమంత్ర హోమాది క్రతువులు వేదోక్తంగా నిర్వహించారు. అంబరుపేట గ్రామంలో దేవి శరన్న నవరాత్రి ఉత్సవాల్లో ఆలయ కమిటీ చైర్మన్ మంచాల మాధవరావు ధర్మకర్తల మండలి సభ్యులు.. అమ్మవారి పూజా కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కోవెలమూడి వెంకట నారాయణ దంపతులు పాల్గొన్నారు. అమ్మవారి శేష వస్త్రం ప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం చేశారు. సత్తెమ్మ తల్లి అమ్మవారి ఆలయ ప్రాంగణం జగన్మాత నామస్మరణతో మారుమోగింది. అదేవిధంగా కూడలి సంగమేశ్వర స్వామి ఆలయం, రాజరాజేశ్వరీ దేవి ఆలయం, గొల్లమూడి శంభు లింగేశ్వర స్వామి ఆలయం, వీరభద్ర స్వామి ఆలయాం, పల్లగిరి గట్టుపై కనకదుర్గ కనకమహాలక్ష్మి జ్ఞాన సరస్వతి అమ్మవార్ల త్రిశక్తి పీఠం పలు ఆలయాల్లో అమ్మవారు కనకదుర్గాదేవిగా భక్తులకు దర్శనం ఇచ్చింది, ఆయా దేవాలయాల్లో అమ్మవారికి విశేష కుంకుమార్చనలు, మూలమంత్ర హోమాది క్రతువులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.. ఆయా దేవాలయాల వద్ద భక్తులు బారులు తీరి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు..



# 20వ వార్డు జనసేన కౌన్సిలర్ అభ్యర్థిగా మేకపోతుల శ్రీలక్ష్మి నామినేషన్



**నందిగామ, అక్టోబర్ 19, మనం న్యూస్:** నందిగామ మున్సిపాల్ ఎన్నికల్లో బాగంగా 20వ వార్డు నుండి జనసేన పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా మేకపోతుల శ్రీలక్ష్మి తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.కూటమి అభ్యర్థిగా జనసేన పార్టీ నుండి పోటీ చేస్తున్న ఆమె, మున్సిపల్ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి తన నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె వెంట జనసేన, టీడీపీ, బీజేపీ కూటమి నాయకులు, జనసేన కార్యకర్తలు, 20వ వార్డు మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నామినేషన్ కార్యక్రమం కోలాహలంగా సాగింది. నామినేషన్ అనంతరం మేకపోతుల శ్రీలక్ష్మి మాట్లాడుతూ, పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా పని చేస్తానని, వార్డులోని ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. మహిళా సాధికారత, వార్డు అభివృద్ధి, పారిశుధ్యం, మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి పెడతానని హామీ ఇచ్చారు. తనను భారీ మెజారిటీతో గెలిపించాలని 20వ వార్డు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పట్టణ అధ్యక్షులు, టీడీపీ నాయకులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## నందిగామలో టీడీపీలోకి వైఎస్సార్సీపీ నేత షేక్ రసూల్ చేరిక



**▶ పాత 11వ వార్డు వైఎస్సార్సీపీ ఇంచార్జ్కు టీడీపీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**

నందిగామ,అక్టోబర్ 19, మనం న్యూస్: నందిగామ పట్టణంలో రాజకీయ పరిణామాల్లో భాగంగా పాత 11వ వార్డు వైఎస్సార్సీపీ ఇంచార్జ్ షేక్ రసూల్ తెలుగుదేశం పార్టీలో చేరారు. నందిగామలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కార్యాలయంలో టీడీపీ నేతల సమక్షంలో షేక్ రసూల్కు పార్టీ కండువా కప్పి, ఆమె సాదరంగా తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీ నేతలు నూతనంగా పార్టీలో చేరిన షేక్ రసూల్కు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలు, ప్రజాసేవ లక్ష్యాలకు అనుగుణంగా ముందుకు సాగుతూ, స్థానికంగా పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## నందిగామలో టీడీపీలోకి 20 కుటుంబాల చేరిక!



**▶ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై వైఎస్సార్సీపీ నుంచి తెలుగుదేశం పార్టీలో చేరిక**

నందిగామ, అక్టోబర్ 19,మనం న్యూస్: నందిగామ పట్టణంలో వైఎస్సార్సీపీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి 20 కుటుంబాలు చేరాయి. పట్టణంలోని పాత 8వ వార్డు, ప్రస్తుత 4వ వార్డుకు చెందిన ఆయా కుటుంబాలను నందిగామ పెద్ద మసీదు పక్కన ఉన్న కుమ్మరి బజార్లో కూటమి నేతల సమక్షంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై తాము తెలుగుదేశం పార్టీలో చేరినట్లు ఆయా కుటుంబాల సభ్యులు తెలిపారు. ప్రజల సంక్షేమం, ప్రాంత అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల పట్ల ఆసక్తితో పార్టీలో చేరడం సంతోషకరమని ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. నందిగామ పట్టణ అభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రచారంలో బాగంగా దుర్గమ్మను దర్శించుకున్న వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చైర్మన్ అభ్యర్థి చల్లా బ్రహ్మం, మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు



నందిగామ, అక్టోబర్ 19,మనం న్యూస్: నందిగామ పట్టణంలోని 18 వ వార్డులో దసరా నవరాత్రుల సందర్భంగా ఏర్పాటుచేసిన శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నందిగామ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి చల్లా బ్రహ్మేశ్వరరావు (బ్రహ్మం), మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు దర్శించుకున్నారు. నందిగామ పట్టణ అభివృద్ధి కోసం మంచి వ్యక్తి, సేవా గుణం కలిగిన నాయకులు చల్లా బ్రహ్మేశ్వరరావు (బ్రహ్మం)మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా బరిలో ఉన్నారు.పట్టణంలోని అన్ని వార్డుల అభివృద్ధికి, పేదల సంక్షేమానికి, మౌలిక వసతుల కల్పనకు కృషి చేసే వ్యక్తిగా ఆయనకు మంచి పేరు ఉంది.కావున నందిగామ పట్టణ ఓటర్లు, ప్రజలందరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి చల్లా బ్రహ్మేశ్వరరావుని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో 18 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కుంచెం విజయలక్ష్మి, 17 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి రాచూరి సీతారాం మరియు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

# హోరెత్తిస్తున్న కూటమి ఎన్నికల ప్రచారం

**▶ నందిగామలో అభివృద్ధే విజయ మంత్రం**

**▶ ప్రతి వార్డులో కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించండి**

**▶ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**



నందిగామ,అక్టోబర్ 19,మనం న్యూస్: నందిగామ మున్సిపల్ ఎన్నికల ప్రచారం హోరెత్తుతోంది. పట్టణంలోని ఒకటి, రెండో వార్డులకు అనుసంధానంగా పెద్ద మసీదు పక్కన కుమ్మరి బజార్లో మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి శాఖమూరు వంశీధర్, ఒకటో వార్డు బీజేపీ అభ్యర్థి తొర్లికొండ సీతారామయ్య, రెండో వార్డు టీడీపీ అభ్యర్థి దారెల్లి బుజ్జి కూటమి నేతలతో కలిసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలను కలుసుకుంటూ కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

### కోట్లాది రూపాయలతో

### నందిగామ అభివృద్ధి పరుగులు!

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నందిగామ పట్టణ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ పలు కీలక పనులను వేగవంతం చేసిందని తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. కృష్ణమ్మ జలాల సరఫరా, దేవాలయం, కేంద్రీయ విద్యాలయం, వంద పడకల ఆసుపత్రి వంటి కీలక ప్రాజెక్టులు పట్టణ భవిష్యత్తుకు బాటలు వేస్తున్నాయని తెలిపారు. హెచ్ఏఎం నిధుల కింద రూ.19 కోట్లతో సిమెంట్ రోడ్ల నిర్మాణం, సుమారు రూ.17 కోట్లతో పక్కా డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధికి చర్యలు చేపట్టినట్లు వివరించారు.

### మాటల ప్రభుత్వం కాదు..

### చేతల ప్రభుత్వం!

ప్రజలకు ఇచ్చిన హామీలను అభివృద్ధి పనుల రూపంలో అమలు చేస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని సౌమ్య స్పష్టం చేశారు. నందిగామ మరింత అభివృద్ధి చెందాలంటే ప్రజల సహకారం, కూటమి అభ్యర్థుల విజయం ఎంతో అవసరమని పేర్కొంటూ, ప్రతి వార్డులో కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వం మన కూటమి ప్రభుత్వం! అనే నినాదంతో అభివృద్ధి అజెండాను ప్రజల్లోకి తీసుకెళ్తూ కూటమి నేతలు, కార్యకర్తలు ఉత్సాహంగా ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు.

# వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీతోనే నందిగామ పట్టణ అభివృద్ధి సాధ్యం



**ఫ్యాను గుర్తుపై ఓటేసి... మంచి మనిషి చైర్మన్ అభ్యర్థి చల్లా బ్రహ్మంని గెలిపించాలని కోరిన ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్**

**గత ఐదేళ్ల పాలనలో నందిగామ రూపు రేఖలు మార్చాం**

**ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్**

నందిగామ,అక్టోబర్ 19,మనం న్యూస్: నందిగామ పట్టణం లోని 20 వ వార్డు లో దాసరి సామాజిక వర్గ ప్రజలతో నిర్వహించిన శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ ప్రత్యేక సమావేశం నిర్వహించినారు.పట్టణంలో ప్రధాన రోడ్లను విస్తరించటం తో పాటు... 100 పడకల ఆసుపత్రి - కేంద్రీయ విద్యాలయాన్ని మంజూరు చేయించిన ఘనత మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావుదే, వార్డు సచివాలయాలు ఏర్పాటు చేసి ప్రభుత్వ పాలన ప్రజలకు మరింత దగ్గర చేసిన ఘనత వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దే అని చెప్పారు. పట్టణంలో 2 అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లు ఏర్పాటు చేసి.. పేదలకు వైద్యాన్ని మరింత దగ్గర చేసిన ఘనత మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావుదే... పట్టణంలో ఇంటింటికి తాగునీటి పైప్లైన్ ఏర్పాటుకు ప్రణాళిక చేసిందే గత ప్రభుత్వంలోనే అని అన్నారు. అదేవిధంగా పట్టణంలో బీసీలకు ఉన్నత పదవుల్లో నిలబెట్టిన ఘనత వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీదే... అన్ని సామాజిక వర్గాలకు ప్రాముఖ్యత, ప్రాధాన్యత దక్కేది వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లోనే... ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్



అని తెలిపారు. అదేవిధంగా దాసరి సామాజిక వర్గం ముఖ్యనేత నాయిని వెంకట్రావుకి రానున్న రోజుల్లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లో సముచిత స్థానం ఇస్తామని... దాసరి సామాజిక వర్గానికి పెద్ద పీట వేస్తామని డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ తెలిపారు. స్థానిక మున్సిపల్ ఎన్నికల్లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వార్డు కౌన్సిలర్ అభ్యర్థులను - చైర్మన్ అభ్యర్థి చల్లా బ్రహ్మంని -- ఫ్యాను గుర్తుపై ఓటేసి -- అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ - పట్టణ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ మస్తాన్, దాసరి సామాజిక వర్గం ముఖ్య నాయకులు నాయిని వెంకట్రావు, 20 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కమాలుద్దీన్, 22 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి షేక్ జాఫర్, సొసైటీ మాజీ చైర్మన్ పాములపాటి రమేష్, తోట అంజారావు మరియు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు ...

# బెదిరింపులకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ భయపడదు



- ప్రజాస్వామ్య పోరులో వెనక్కి తగ్గదు
- జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు

జగ్గయ్యపేట: అక్టోబర్18 మనం న్యూస్: జగ్గయ్యపేట మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను బెదిరిస్తున్నారంటూ వస్తున్న వార్తలపై ఆ పార్టీ జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు తీవ్రంగా స్పందించారు. బెదిరింపులతో రాజకీయంగా పైచేయి సాధించవచ్చని భావించడం పొరపాటని, ప్రజాస్వామ్యంలో అంతిమ నిర్ణయం ప్రజలదేనని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వానికి ఎన్నికలంటే ఎందుకంత భయం అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజల ముందుకు వెళ్లి ఓట్లు అడగాల్సింది పోయి, ప్రతిపక్ష పార్టీ అభ్యర్థులను భయభ్రాంతులకు గురిచేయడం ఎందుకు అన్నారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, ప్రజల విశ్వాసాన్ని పొందడం ద్వారానే విజయం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కౌన్సిలర్ అభ్యర్థులు ఎలాంటి ఒత్తిళ్లకూ తలొగ్గే ప్రసక్తే లేదని తన్నీరు నాగేశ్వరరావు స్పష్టం చేశారు. పార్టీ శ్రేణులు ఐక్యంగా నిలబడి ప్రజల సమస్యలపై పోరాడుతాయని, ప్రజాస్వామ్య హక్కులను కాపాడుకునేందుకు చట్టబద్ధంగా ముందుకు సాగుతాయని తెలిపారు. ఎన్నికలు ప్రజాస్వామ్యానికి పునాది అని, ప్రతి అభ్యర్థికి స్వేచ్ఛగా ప్రచారం చేసుకునే అవకాశం ఉండాలని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియలో ఎవరైనా బెదిరింపులకు పాల్పడితే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, చట్టపరమైన చర్యలు కోరాలని సూచించారు.

### ప్రజల మద్దతే మా బలం.. ప్రజల తీర్పే మాకు శిరోధార్యం!

జగ్గయ్యపేట పట్టణ ప్రజల సమస్యలు, మౌలిక సదుపాయాలు, అభివృద్ధి అంశాలే తమ పార్టీ ప్రచారంలో ప్రధానమని తన్నీరు నాగేశ్వరరావు పేర్కొన్నారు. ప్రజల మధ్యకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకుంటూ, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలను ఎదుర్కొంటామని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్ని రాజకీయ ఒత్తిళ్లు తీసుకొచ్చినా, బెదిరింపులకు పాల్పడుతున్నారనే ఆరోపణలు ఎదురైనా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వెనకడుగు వేయదు. ప్రజల ఆశీస్సులతో ఎన్నికల బరిలో నిలబడి, జగ్గయ్యపేట మున్సిపాలిటీలో ఘన విజయం సాధించడమే తమ లక్ష్యమని తన్నీరు నాగేశ్వరరావు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు ఫిరోజ్ ఖాన్, పసుపులేటి సత్య శ్రీనివాస్, నంబూరి రవి తదితర నేతలు పాల్గొన్నారు.

# ప్రజలకు చట్టాలపై అవగాహన తప్పనిసరి

- ఎస్ పామర్రు ఎస్ఐ శ్రీనివాస్



పామర్రు అక్టోబర్ 19(మనం న్యూస్ ): స్థానిక అరౌండ్ల్ పేట లో పామర్రు సబ్ ఇన్స్పెక్టర్ కె. శ్రీనివాస్ ఆధ్వర్యంలోసోమవారం ప్రజలకు, యువతకు వివిధ చట్టాలపై విస్తృత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ,మైనర్ డ్రైవింగ్, గంజాయి వ్యసనాలకు యువత దూరంగా ఉండాలని, బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని హెచ్చరిస్తూ పోక్సో యాక్ట్ నిబంధనలను వివరించారు. సైబర్ మోసాలకు గురైతే తక్షణమే 1930 నంబర్కు, అత్యవసర సాయం కోసం డైల్ 112 కు సంప్రదించాలన్నారు. స్థానిక ఎన్నికల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ఎన్నికల కోడ్ (ఎంసీసీ ) మరియు ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు.

# కుంచనపల్లిలో వైభవంగా శ్రీదేవి శరణ్ నవరాత్రి ఉత్సవాలు



- 13 ఏళ్లుగా సంప్రదాయాలకు పెద్దపీట
- యువత కృషి అభినందనీయం: జంగాల వెంకటేష్

తాడేపల్లి, అక్టోబర్ 19, మనం న్యూస్: తాడేపల్లి మండలం కుంచనపల్లి గ్రామంలో శ్రీ కనకదుర్గ సేవా సమితి టీం కమిటీ కుర్రాళ్ళు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 13వ వార్షిక శ్రీదేవి శరణ్ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతు న్నాయి. ఉత్సవాల్లో భాగంగా భక్తులు అమ్మవారి ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వ హించారు. తెలుగు యువతగుంటూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు జంగాల వెంకటేష్ మాట్లాడుతూ, వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించిన యువతే విరామం లేకుండా అమ్మవారి నవరాత్రి ఉత్సవాలను కూడా ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. నేటి యువత ఆర్థిక ప్రయోజనాలకే ప్రాధాన్యమిస్తున్న తరుణంలో, కుంచనపల్లి యువత భక్తి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడం సంతోషకరమన్నారు. యువతకు సహకరిస్తున్న గ్రామ పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులు యువతకు, గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు .పంతులు గారు మాట్లాడుతూ మొదటి రోజు నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తున్నారన్నారు. గ్రామ ప్రజలకు ఆయురా రోగ్య ఐశ్వర్యాలు కలగాలని అమ్మవారిని ప్రార్థించారు. కమిటీ సభ్యుడు అనిల్ మాట్లాడుతూ, గత 13 సంవత్సరాలుగా శ్రీ కనకదుర్గ సేవా సమితి, టీం కమిటీ కుర్రాళ్ళు ఆధ్వర్యంలో దసరా నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పది రోజుల పాటు పూజలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, పిల్లలకు వివిధ పోటీలు నిర్వహిస్తూ, పెద్దలను సన్మానించి సంప్రదాయాలను భావితరాలకు అందిస్తున్నామన్నారు. ఈ నెల 20న అన్నదానం, లడ్డు వేలంపాట, అమ్మవారి ఊరేగింపు, నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కులమతాల కు అతీతంగా హిందువులు, ముస్లింలు, క్రైస్తవులు కలిసికట్టుగా ఉత్సవాలకు సహకరిస్తూ ఐక్యతను చాటుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ తాడేపల్లి మండల మాజీ అధ్యక్షులు అమరా సుబ్బారావు,శ్రీ కనకదుర్గ సేవా సమితి టీం కమిటీ కుర్రాళ్ళు సభ్యులు పసుపులేటి నాగయ్య, పసుపులేటి వాసు, కంచుకొమ్ముల నాగార్జున, తోట నాయుడు, అమర హరీష్, పసుపులేటి అనిల్.తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలు, ఎం.పీ.టీ.సీ, పంచాయతీ ఎన్నికలకు సిబ్బంది వారే

- ఎన్నికల విధులకు గైర్హాజరు అయ్యే ఉద్యోగుల క్రమ శిక్షణా చర్యలు
- ఎన్నికల విధులకు గైర్హాజరైన ఉద్యోగులను సస్పెన్షన్

గుంటూరు, అక్టోబర్ 19 : (మనం న్యూస్ ప్రతినిధి) మున్సిపాలిటీలు, ఎం.పి.టి.సి, జడ్పీటీసీ, గ్రామ పంచాయతీ ఎ న్నికలకు ఒకే సిబ్బందిని వినియోగించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి సి.యం.సాయికాంత్ వర్మ స్పష్టం చేశారు. జిల్లాలో అందుబాటులో ఉన్న సిబ్బంది సేవలు మూడు ఎన్నికలకు వినియోగించడం జరుగుతుందని అన్నారు. సిబ్బంది మూడు విధులు నిర్వహించుటకు సిద్ధంగా ఉండాలని అన్నారు.ఎన్నికల విధులకు గైర్హాజరు అయ్యే ఉద్యోగుల పట్ల ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం క్రమ శిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు.ఎ న్నికల విధులకు గైర్హాజరైన ఉద్యోగులను సస్పెన్షన్ చేయడం జరిగిందని చెప్పారు. జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఎన్నికల అధికారులతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సున్నిత,అతిసున్నిత పోలింగ్ కేంద్రాలపై పూర్తి స్పష్టత ఉండాలని అన్నారు.పోలింగ్ సిబ్బందికి శిక్షణ ఏర్పాటు చేయాలని సూచించారు.కౌంటింగ్ సిబ్బందికి నియామక ఉత్తర్వులు జారీ చేస్తున్నామని తెలిపారు.ఎన్నికల రూట్ లపై పక్కాగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని చెప్పారు. రిసెప్షన్ కేంద్రాలు,కౌంటింగ్ కేంద్రాలు రెవిన్యూ డివిజనల్ కేంద్రాల్లో ఏర్పాటు చేయాలని సూచించారు.బ్యాలెట్ పెట్టెలను పోలింగ్ కేంద్రాల వారీగా స్టిక్కర్లు అతికించాలని స్పష్టం చేశారు. ప్రవర్తనా నియమావళి పాటించాలని,సింగిల్ డెస్క్ ను అనుమతులకు ప్రారంభించాలని ఆదేశించారు. పోలీస్ సూపరింటెండెంట్ వకుల్ జిందాల్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలు చేయాలని సూచిం చారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే తెలియజేయాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ కె.మయూర్ అశోక్, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ,జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె. ఖాజావలి,అదనపు ఎస్పీ జి.వి.రమణ మూర్తి, రెవిన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీనివాస రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.జ్యోతి బసు,జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్, ఎం.టి.ఎం.సి కమిషనర్ అలీం భాషా,పొన్నూరు మున్సిపల్ కమిషనర్ రమేష్,ఎన్నికల నోడల్ అధికారులు పాల్గొన్నారు.



# గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో సాధారణ ఎన్నికల కోసం 'హెల్ప్ డెస్క్' ఏర్పాటు

- అదనపు ఎన్నికల అధికారి నగర కమిషనర్ కె.మయూర్ అశోక్




గుంటూరు అక్టోబర్ :19 (మనం న్యూస్ ప్రతినిధి) నగరపాలక సంస్థ పరిధిలో సాధారణ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రజలు, రాజకీయ పార్టీలు మరియు అభ్యర్థుల సౌకర్యార్థం ప్రత్యేకంగా'హెల్ప్ డెస్క్' ఏర్పాటు చేయడం జరిగింది.నగరపాలక సంస్థ ప్రాంగణ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ఉదయం 8 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు షిఫ్ట్ ల వారీగా సిబ్బంది అందుబాటులో ఉంటారు.హెల్ప్ డెస్క్ లో ఎన్నికల ప్రక్రియ,నిబంధనలు మరియు ఇతర సమగ్ర సమాచారాన్ని సులువుగా తెలుసుకోవచ్చు.హెల్ప్ డెస్క్ సేవలను సమర్థవంతంగా సమన్వయం చేసేందుకు జీఎంసి పశువైద్యాధికారి డాక్టర్ ఎం. నాగేశ్వరరావు నోడల్ అధికారిగా వ్యవహరిస్తారు.సమర్థవంతమైన ఎన్నికల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన ఈ సేవలను ప్రజలు, రాజకీయ పార్టీలు మరియు అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలన్న కమిషనర్.

## దీపావళి సామగ్రి విక్రయాలలో భద్రతే ప్రధానం



**కాలుష్యంలేని దీపావళి జరుపుకుందాం**

గుంటూరు, అక్టోబర్ 19 : (మనం న్యూస్ ప్రతినిధి) దీపావళి సామగ్రి విక్రయాలలో భద్రతే ప్రధానమని జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ స్పష్టం చేశారు. దీపావళి సామగ్రి విక్రయాల దుకాణాలు ఏర్పాటు,భద్రతపై సోమవారం కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. సామగ్రి విక్రయాలకు సురక్షిత అవకాశాలు ఉన్న మైదానాలను గుర్తించాలని ఆదేశించారు.గుంటూరు నగరంలో విక్రయాలు ఏర్పాటు చేసే ప్రాంతాలను గుర్తించే బాధ్యత నగర పాలక సంస్థ కమిషనర్ తీసుకోవాలని అన్నారు. ఎక్కడా అనుమతికి మించి నిలువలు ఉండరాదని స్పష్టం చేశారు.దుకాణాలు ఏర్పాటులో అత్యంత జాగరూకత వహించాలని, అగ్ని ప్రమాదాలు,పేలుడు వంటి సంఘటనలు జరగరాదని స్పష్టం చేశారు. దుకాణాలు సాధ్యమైనంత మేర నిర్ణీత దూరం పాటించాలని,ప్రజలు వచ్చుటకు,వెళ్ళుటకు ఎటువంటి రద్దీ లేకుండా మార్గాలు ఏర్పాటు చేయాలని సూచించారు. దుకాణాలు ఏర్పాటుకు ఒకే చోట అనుమతులు ఇచ్చే ఏర్పాటు చేయాలని సూచించారు. కాలుష్యంలేని దీపావళి జరుపుకుందాం. కాలుష్యంలేని దీపావళి జరుపుటకు ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు. నగరాల్లో ఇప్పటికే కాలుష్యం ఎక్కువగా ఉందని, దీపావళి రోజున లక్షలాది ప్రజలు పండగ జరుపుకోవడం వలన టపాసులతో ఎక్కువ పొగ వచ్చి మరింత కాలుష్యం పెరుగుతుందని చెప్పారు. వాయు కాలుష్యం,శబ్ద కాలుష్యం పెరుగుతుందని దీనిని ప్రజలు గమనించి వాయు, శబ్ద కాలుష్యం నియంత్రణకు తోడ్పడాలని అన్నారు.పోలీస్ సూపరింటెండెంట్ వకుల్ జిందల్ మాట్లాడుతూ దీపావళి సామగ్రి నిలువ ఉన్న భవనాలు, ప్రదేశాల వద్ద విద్యుత్ వైరింగ్, అగ్ని ప్రమాద కారకాలు లేకుండా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ కె.మయూర్ అశోక్, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె. ఖాజావలి, అదనపు ఎస్పీ జి.వి.రమణ మూర్తి, రెవిన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీనివాస రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.జ్యోతి బసు,జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్, ఎం.టి.ఎం.సి కమిషనర్ అలీం భాషా,పొన్నూరు మున్సిపల్ కమిషనర్ రమేష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గుంటూరు కార్పొరేషన్ను భారీ మెజారిటీతో కైవసం చేసుకుంటాం



**ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నాం**

**ఎమ్మెల్యే గళ్ళా మాధవి**

గుంటూరు పశ్చిమ అక్టోబర్ :19 (మనం న్యూస్ ప్రతినిధి) కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండున్నరేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వేగవంతం చేసి ప్రజల మన్ననలు పొందుతోందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే, టీడీపీ పొలిట్బ్యూరో సభ్యురాలు గళ్ళా మాధవి అన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు.సోమవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో చెప్పాం.. చేస్తున్నాం. పోస్టర్ను ఎమ్మెల్యే గళ్ళా మాధవి,ఎన్డీయే కూటమి మేయర్ అభ్యర్థి కోవెలమూడి లక్ష్మీ అపర్ణ,ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ (ఏపీటీఎస్) ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ, నిమ్మల శేషయ్య, పార్టీ పరిశీలకుడు చిరుమామిళ్ళ మధుబాబు తదితరులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గళ్ళా మాధవి మాట్లాడుతూ.రాష్ట్రంలో రహదారులు, మౌలిక సదుపాయాల అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని,ఉద్యోగ కల్పన, రైతులు, మహిళలు, పిల్లలు, యువత సహా అన్ని వర్గాలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని తెలిపారు. గుంటూరు నగరపాలక సంస్థ మేయర్ అభ్యర్థిగా కోవెలమూడి లక్ష్మీ అపర్ణకు అవకాశం కల్పించడం సంతోషకరమన్నారు.ఎంతో చరిత్ర, ప్రాధాన్యం కలిగిన గుంటూరు నగరపాలక సంస్థకు మహిళ మేయర్గా ఎన్నిక కానుండటం గర్వకారణమని పేర్కొన్నారు.మహిళలకు ప్రాధాన్యం కల్పిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయం అభినందనీయమన్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో తనకు లభించిన ప్రజాభిమానంతో పాటు అంతకుమించిన మెజారిటీతో లక్ష్మీ అపర్ణను గెలిపించుకుంటామని.గళ్ళా మాధవి ధీమా వ్యక్తం చేశారు. కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ అభ్యర్థుల విజయానికి కృషి చేస్తారని చెప్పారు.వార్డులవారీగా కూటమి ధర్మాన్ని పాటిస్తూ, అన్ని పార్టీల నాయకులతో చర్చించి అభ్యర్థుల ఎంపిక చేపట్టామని తెలిపారు. అందరి సహకారంతో గుంటూరు కార్పొరేషన్ను భారీ మెజారిటీతో కైవసం చేసుకుంటామని స్పష్టం చేశారు.ఎన్నికల్లో విజయం సాధించిన అనంతరం గుంటూరు నగరాన్ని మరింత అభివృద్ధి చేసి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా కృషి చేస్తామని పేర్కొన్నారు .ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్, ఎంపీ డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తదితరులకు ఈ సందర్భంగా గళ్ళా మాధవి కృతజ్ఞతలు తెలిపారు. మేయర్ అభ్యర్థి కోవెలమూడి లక్ష్మీ అపర్ణ మాట్లాడుతూ.స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు కూటమి ప్రభుత్వం మంచి అవకాశం కల్పించిందన్నారు. మహిళలకు ప్రాధాన్యం ఇచ్చే క్రమంలో తనకు మేయర్ అభ్యర్థిగా అవకాశం దక్కడం ఆనందంగా ఉందని తెలిపారు. కూటమి నాయకులు, కార్యకర్తల సహకారంతో భారీ మెజారిటీతో విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు.గుంటూరు నగర అభివృద్ధి విషయంలో రాజీ పడకుండా పనిచేస్తానని స్పష్టం చేశారు.

## ఎంపీటీసీ, జడ్పీటిసి నామినేషన్లకు ఎస్.ఇ.సి నోటిఫికేషన్ జారీ



గుంటూరు, అక్టోబర్ 19 : (మనం న్యూస్ ప్రతినిధి) ఎంపీటీసీ, జడ్పీటిసి నామినేషన్లకు రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్.ఇ.సి) నోటిఫికేషన్ జారీ చేసిందని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి సి.యం.సాయికాంత్ వర్మ తెలిపారు .రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎంపీటీసీ, జడ్పీటిసిలకు 21 నుండి నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందన్నారు. 23వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, 24న స్క్రూటినీ, 25న తిరస్కరించిన నామినేషన్లపై అప్పీలు, 26న అప్పీల్లెట్ అధికారి అప్పీల్ పరిష్కారం, 27న ఉపసంహరణలు, నవంబరు 3న పోలింగ్, నవంబరు 5న ఓట్ల లెక్కింపు జరుగుతుందని వివరించారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి పటిష్ఠంగా అమలు చేస్తున్నామని చెప్పారు. ఎస్.ఎస్.టి, ఎఫ్.ఎస్.టి బృందాలు 50 చొప్పున నియమించామని తెలిపారు. జిల్లాలో సున్నిత, అతిసున్నిత పోలింగ్ కేంద్రాలను గుర్తించడం జరిగిందని వివరించారు. జిల్లాలో గుంటూరు నగర పాలక సంస్థకు, తెనాలి పురపాలక సంఘానికి జరుగుతున్న ఎన్నికల ప్రక్రియను,ఎంపీటీసీ,జడ్పీటిసి ఎన్నికలకు చేస్తున్న ఏర్పాట్లను వివరించారు.రిటర్నింగ్ అధికారులు ప్రతీ నామినేషన్ ను పూర్తి స్థాయిలో పరిశీలించాలని ఆదేశాలు జారీ చేశామని చెప్పారు. ఒక చెక్ లిస్టు పెట్టుకోవాలని ఆదేశించామని అన్నారు. రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల వద్ద హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. కుల ధ్రువీకరణ పత్రాలు, నిరభ్యంతర పత్రాలు (ఎన్.ఓ.సి) ఎప్పటికప్పుడు జారీ చేయుటకు నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. గుంటూరు నగర పాలక సంస్థ పరిధిలో ఒకే రోజు పదకొండు వందల దరఖాస్తులు ఎన్.ఓ.సి కొరకు రాగా వాటిని కూడా రాత్రికి రాత్రే జారీ చేశామని వివరించారు. ఎన్నికలు పారదర్శకంగా, ప్రశాంతంగా,సజావుగా జరుగుటకు ఇదే సహకారాన్ని చివరి వరకు అందించాలని కోరారు. ఎటువంటి సమస్యలు,సందేహాలు ఉన్న వెంటనే తమ దృష్టికి తీసుకురావచ్చని చెప్పారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సైతం ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలను గుర్తించినా,ఎన్నికలకు సంబంధించి ఏవైనా సందేహాలు లేదా ప్రశ్నలు ఉన్నా, వాటిపై ఫిర్యాదులు చేసేందుకు లేదా వివరాలు తెలుసుకునేందుకు 08632 234014 హెల్ప్డెస్క్/కాల్ సెంటర్ ఫోన్ నంబర్ను సంప్రదించవచ్చని చెప్పారు. జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె. ఖాజావలి మాట్లాడుతూ ఉపాధ్యాయ శాసన మండలి సభ్యుల ఎన్నికకు ఉపాధ్యాయులు నవంబరు 6వ తేదీ లోగా ఓటర్లుగా నమోదు కావాలని చెప్పారు.రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ జిల్లాలో పట్టణ ఎన్నికల వరకు ఇప్పటి వరకు ప్రశాంతంగా జరిగిందని, అధికారులు చక్కటి సమన్వయం చేస్తున్నారని చెప్పారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.జ్యోతి బసు,జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్, కాంగ్రెసు పార్టీ ప్రతినిధి బొట్ల బ్రహ్మయ్య, తెలుగుదేశం పార్టీ ప్రతినిధులు కంచర్ల శివరామయ్య, ఎన్.ఓంకార్, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి డా.టి.సేవ కుమార్, బహుజన సమాజ్ పార్టీ ప్రతినిధి చిరతన గండ్ల వాసు,సి.పి.యం ప్రతినిధి బి.ముత్యాల రావు, వైఎస్ఆర్సిపి ప్రతినిధి వై పిచ్చి రెడ్డి,జన సేన పార్టీ ప్రతినిధి త్రినాథ్,భారతీయ జనతా పార్టీ ప్రతినిధి వై వి సుబ్బారావు,తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్కు 5 లక్షల విరాళం అందజేసిన ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ పుట్టగుంట సతీష్ కుమార్

**పుట్టగుంట దానగుణం దాతృత్వం ప్రశంసనీయం**

**లయన్స్ అధ్యక్షులు లయన్ మత్తి**



హనుమాన్ జంక్షన్, అక్టోబర్ 19 ( మనం న్యూస్ ): లయన్స్ క్లబ్ ఆఫ్ హనుమాన్ జంక్షన్ ఆధ్వర్యంలో వివిధ అభివృద్ధి, సేవా కార్యక్రమాలు నిర్వహించే నిమిత్తం లయన్స్ ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్,పుట్టగుంట హెల్ప్ ఫౌండేషన్ ఛైర్మన్ లయన్ పుట్టగుంట సతీష్ కుమార్ సోమవారం 5 లక్షల రూపాయల విరాళం అందించారు.లయన్స్ క్లబ్ ఆఫ్ హనుమాన్ జంక్షన్ అధ్యక్షులు లయన్ మత్తి సాంబశివరావుకు ఈ విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పుట్టగుంట సతీష్ కుమార్ మాట్లాడుతూ,లయన్స్ క్లబ్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నామని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి, సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు ఈ విరాళం ఉపయోగించాలని అన్నారు.సేవే పరమావధిగా లయన్స్ క్లబ్ పనిచేస్తుందని,పేదలకు, విద్యార్థులకు అండగా ఉంటామని తెలిపారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు మత్తి సాంబశివరావు మాట్లాడుతూ,పుట్టగుంట సతీష్ కుమార్ గతంలో కూడా ఎన్నో సేవా కార్యక్రమాలకు విరాళాలు అందించారని ఆయన దానగుణం ,దాతృత్వం ప్రశంసనీయమని అన్నారు. ఈ 5 లక్షల రూపాయలతో హనుమాన్ జంక్షన్ పరిధిలో పలు అభివృద్ధి,సేవా కార్యక్రమాలు వైద్య శిబిరాలు,విద్యార్థులకు సహాయ కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో సెక్రటరీ అక్కినేని రాఘవేంద్రరావు, లయన్స్ క్లబ్ ఆఫ్ హనుమాన్ జంక్షన్ గ్లోబల్ సెక్రటరీ, సీనియర్ జర్నలిస్ట్ తాడి రంగారావు, లయన్ అట్లూరి శ్రీనివాస్,లయన్ కలపాల రంగారావు, లయన్ నందిగం స్వామి, లయన్ వెనిగళ్ల వెంకట రంగారావు, లయన్ చలసాని వెంకటేశ్వరరావు,లయన్ గుమ్మడి శేషగిరిరావు, లయన్ మాలిన కృష్ణ, లయన్ అక్కినేని శ్రీనివాస ఫణీంద్ర, లయన్ మాకినేని శ్రీనివాసరావు, స్థానిక ప్రముఖులు వేగిరెడ్డి బాలాజీ,వేగిరెడ్డి నాని, యలమంచిలి శ్రీరామ చంద్ర మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల భారీ మెజారిటీయే లక్ష్యం



**మంత్రి కందుల దుర్గేష్**

నిడదవోలు,అక్టోబర్, 19,(మనం న్యూస్): స్థానిక మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించడమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు. నిడదవోలులోని క్యాంపు కార్యాలయంలో స్థానిక టీడీపీ ఇన్చార్జ్, ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బూరుగుపల్లి శేషారావుతో కలిసి మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయబోయే కూటమి అభ్యర్థులు, స్థానిక నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి పలు అంశాలపై సుదీర్ఘంగా దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా నిడదవోలు మున్సిపాలిటీ కూటమి చైర్పర్సన్ అభ్యర్థిగా ఎంపికైన మురాల జ్యోతిని మంత్రి కందుల దుర్గేష్ పరిచయం చేస్తూ, కూటమి అభ్యర్థులందరికీ ప్రత్యేక అభినందనలు తెలిపారు. గత కొన్ని నెలలుగా ప్రజాసేవలో ఉంటూ జనసేన పార్టీ తరపున ఆమె క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ఈ సమావేశంలో మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాలు సమపాళ్లలో ముందుకు సాగుతున్నాయి. గతంలో ఇచ్చిన హామీలతో పాటు, చెప్పని అనేక సంక్షేమ పథకాలను కూడా ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోందని స్పష్టం చేశారు. ప్రభుత్వ అభివృద్ధి ఫలాలు చిట్టచివరి పేదవాడికి అందాలంటే స్థానిక సంస్థల్లో కూటమి అభ్యర్థుల గెలుపు అత్యంత ఆవశ్యకమని పేర్కొన్నారు.ఎన్నికలకు తక్కువ సమయం ఉన్నందున, ఏమాత్రం సమయం వృథా చేయకుండా ప్రతి అభ్యర్థి ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పనితీరును ప్రజలకు వివరించాలని సూచించారు.బ్యాలెట్ పేపర్ విధానంలో ఓటు వేసే విధానంపై ప్రజల్లో పూర్తిస్థాయి అవగాహన కల్పించాలని, ప్రతి ఓటు కీలకమైనదని గుర్తుంచుకోవాలన్నారు. నిడదవోలు పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు ఈ ఎన్నికలు అభ్యర్థులకు ఒక మంచి అవకాశమని, సాధారణ ఎన్నికల విజయం కంటే కూడా స్థానిక ఎన్నికల్లో మెరుగైన ఫలితాలు సాధించి కూటమి ప్రభుత్వ ప్రతిష్టను నిలబెట్టాలని కోరారు. అభ్యర్థులను గెలిపించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, వారికి అజేయ శక్తిగా కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని, ప్రభుత్వ తోడ్పాటుపై ప్రజలకు భరోసా ఇవ్వాలని సూచించారు.ఈ సందర్భంగా గత వైకాపా ప్రభుత్వ తీరును, ప్రజలకు చేసిన అన్యాయాన్ని వివరించారు. ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బూరుగుపల్లి శేషారావు మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ విస్తృతంగా ప్రచారం చేసి, ప్రజల నుంచి రెండు ఓట్లు అభ్యర్థించాలని సూచించారు. అందులో ఒకటి చైర్పర్సన్ ఓటు కాగా, మరొకటి కౌన్సిలర్ అభ్యర్థికి సంబంధించిందని చెప్పారు. ప్రచారానికి మరో వారం రోజులు మాత్రమే సమయం ఉన్నందున, త్వరితగతిన ప్రజల్లోకి వెళ్లి వారితో మమేకం కావాలని, నిడదవోలు అభివృద్ధికి కూటమి అభ్యర్థుల విజయం ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. మంత్రి కందుల దుర్గేష్, బూరుగుపల్లి శేషారావుల దిశానిర్దేశంతో నిడదవోలులోని కూటమి నాయకులు, జనసేన, టీడీపీ కార్యకర్తలు రెట్టించిన ఉత్సాహంతో ఎన్నికల ప్రచారానికి సమాయత్తమవుతున్నారు. ఈ సమావేశంలో స్థానిక కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభ్యర్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాము తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజి

మచిలీపట్నం: అక్టోబర్ 19,(మనం న్యూస్): కలెక్టరేట్ ఆవరణలోని ఈవీఎంల గోదామును సోమవారం జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజి తనిఖీ చేశారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు తనిఖీల్లో భాగంగా జిల్లా కలెక్టర్ ఈవీఎంలు భద్రపరచిన గోదాము, వాటి సీళ్లు, సెక్యూరిటీ, సీసీ కెమెరాల పనితీరును పరిశీలించి రిజిస్టర్ లో సంతకం చేశారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న భద్రత సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.



# కృష్ణా జిల్లాలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ జారీ



మచిలీపట్నం: అక్టోబరు 19,(మనం న్యూస్): కృష్ణా జిల్లాలో మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాలు (ఎంపీటీసీ), జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాల (జడ్పీటీసీ) ఎన్నికల నిర్వహణకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం సోమవారం (19.10.2026) నోటిఫికేషన్ జారీ చేసిందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డీకే బాలాజి ఒక ప్రకటనలో తెలిపారు. నోటిఫికేషన్ జారీతో జిల్లావ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిందని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియను నిర్ణీత షెడ్యూల్ ప్రకారం సక్రమంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. కృష్ణా జిల్లాలో మొత్తం 26 మండల ప్రజా పరిషత్తులు, 26 జడ్పీటీసీ ప్రాదేశిక నియోజకవర్గాలు, 352 ఎంపీటీసీ ప్రాదేశిక నియోజకవర్గాలు ఉన్నాయని, జిల్లావ్యాప్తంగా 1,266 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనుండగా, మొత్తం ఓటర్లు 9,98,054 మంది ఉన్నారని చెప్పారు. మండలాల వారీగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను షెడ్యూల్ ప్రకారం చేపట్టనున్నట్లు తెలిపారు.

**ఎన్నికల షెడ్యూల్ వివరాలు:**

రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం, అక్టోబర్ 21వ తేదీన రిటర్నింగ్ అధికారులు (ఆర్ఓ), ఎన్నికల అధికారులు (ఈఓ) ఎన్నికల నోటీసు జారీ చేస్తారన్నారు. నామినేషన్ల స్వీకరణకు అక్టోబర్ 23 చివరి తేదీగా నిర్ణయించగా, అక్టోబర్ 24న నామినేషన్ల పరిశీలన, అదేవిధంగా తిరస్కరించిన నామినేషన్లపై అక్టోబర్ 25న అప్పీళ్లు స్వీకరిస్తారన్నారు. ఆ అప్పీళ్లను అక్టోబర్ 26న పరిష్కరిస్తారని తెలిపారు. నామినేషన్ల ఉపసంహరణకు అక్టోబర్ 27 చివరి తేదీ కాగా, అదే రోజు పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితాను ప్రకటించటం జరుగుతుందన్నారు. నవంబర్ 3న పోలింగ్ నిర్వహిస్తామని, అవసరం మేరకు నవంబర్ 4న రీపోలింగ్ చేపడతామన్నారు. నవంబర్ 5న ఓట్ల లెక్కింపు నిర్వహించి ఫలితాలను ప్రకటించనున్నట్లు తెలిపారు.

**మండల పరిషత్, జిల్లా పరిషత్ పరోక్ష ఎన్నికల షెడ్యూల్:**

మండల పరిషత్ అధ్యక్షులు (ఎంపీపీ), జిల్లా పరిషత్ చైర్పర్సన్ (జడ్పీ చైర్పర్సన్) ఎన్నికలకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల సంఘం నవంబర్ 3న నోటిఫికేషన్ జారీ చేస్తుందన్నారు. సభ్యులకు నవంబర్ 7వ తేదీన లేదా అంతకుముందు నోటీసులు జారీ చేస్తామన్నారు. ఎంపీపీ, జడ్పీ చైర్పర్సన్ ఎన్నికల కోసం ప్రత్యేక సమావేశాలను నవంబర్ 11 లేదా 12 తేదీల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు.

**మండలాల వారీగా ఎన్నికల వివరాలు:**

అవనిగడ్డ మండలంలో 12 ఎంపీటీసీ స్థానాలు, 38 పోలింగ్ కేంద్రాలు, 31,772 మంది ఓటర్లు ఉన్నారు. బాపులపాడు మండలంలో 24 ఎంపీటీసీ స్థానాలు, 91 పోలింగ్ కేంద్రాలు, 72,321 మంది ఓటర్లు; బంటుమిల్లి మండలంలో 13 ఎంపీటీసీ స్థానాలు, 44 పోలింగ్ కేంద్రాలు, 36,651 మంది ఓటర్లు; చల్లపల్లి మండలంలో 15 ఎంపీటీసీ స్థానాలు, 48 పోలింగ్ కేంద్రాలు, 42,825 మంది ఓటర్లు ఉన్నారు. గన్నవరం మండలంలో 25 ఎంపీటీసీ స్థానాలు, 96 పోలింగ్ కేంద్రాలు, 75,028 మంది ఓటర్లు; ఘంటసాల మండలంలో 11 ఎంపీటీసీ స్థానాలు, 43 పోలింగ్ కేంద్రాలు, 33,134 మంది ఓటర్లు; గుడివాడ మండలంలో 6 ఎంపీటీసీ స్థానాలు, 24 పోలింగ్ కేంద్రాలు, 15,587 మంది ఓటర్లు; గుడ్లవల్లేరు మండలంలో 15 ఎంపీటీసీ స్థానాలు, 50 పోలింగ్ కేంద్రాలు, 41,563 మంది ఓటర్లు ఉన్నారు. గూడూరు మండలంలో 14 ఎంపీటీసీ స్థానాలు, 55 పోలింగ్ కేంద్రాలు, 40,025 మంది ఓటర్లు; కంకిపాడు మండలంలో 20 ఎంపీటీసీ స్థానాలు, 70 పోలింగ్ కేంద్రాలు, 55,935 మంది ఓటర్లు; కోడూరు మండలంలో 13 ఎంపీటీసీ స్థానాలు, 41 పోలింగ్ కేంద్రాలు, 35,966 మంది ఓటర్లు; కత్తివెన్ను మండలంలో 14 ఎంపీటీసీ స్థానాలు, 46 పోలింగ్ కేంద్రాలు, 37,961 మంది ఓటర్లు ఉన్నారు. మచిలీపట్నం ఉత్తర మండలంలో 9 ఎంపీటీసీ స్థానాలు, 36 పోలింగ్ కేంద్రాలు, 29,859 మంది ఓటర్లు; మచిలీపట్నం దక్షిణ మండలంలో 11 ఎంపీటీసీ స్థానాలు, 38 పోలింగ్ కేంద్రాలు, 27,764 మంది ఓటర్లు; మోపిదేవి మండలంలో 10 ఎంపీటీసీ స్థానాలు, 38 పోలింగ్ కేంద్రాలు, 28,657 మంది ఓటర్లు; మొవ్వ మండలంలో 15 ఎంపీటీసీ స్థానాలు, 53 పోలింగ్ కేంద్రాలు, 41,469 మంది ఓటర్లు ఉన్నారు. నాగాయలంక మండలంలో 14 ఎంపీటీసీ స్థానాలు, 45 పోలింగ్ కేంద్రాలు, 39,025 మంది ఓటర్లు; నందివాడ మండలంలో 11 ఎంపీటీసీ స్థానాలు, 44 పోలింగ్ కేంద్రాలు, 29,889 మంది ఓటర్లు; పామర్రు మండలంలో 16 ఎంపీటీసీ స్థానాలు, 58 పోలింగ్ కేంద్రాలు, 43,063 మంది ఓటర్లు; పమిడిముక్కల మండలంలో 15 ఎంపీటీసీ స్థానాలు, 56 పోలింగ్ కేంద్రాలు, 43,416 మంది ఓటర్లు ఉన్నారు. పెడన మండలంలో 10 ఎంపీటీసీ స్థానాలు, 39 పోలింగ్ కేంద్రాలు, 27,949 మంది ఓటర్లు; పెదపారుపూడి మండలంలో 9 ఎంపీటీసీ స్థానాలు, 30 పోలింగ్ కేంద్రాలు, 22,599 మంది ఓటర్లు; పెనమలూరు మండలంలో 12 ఎంపీటీసీ స్థానాలు, 47 పోలింగ్ కేంద్రాలు, 39,731 మంది ఓటర్లు; తోట్లవల్లూరు మండలంలో 11 ఎంపీటీసీ స్థానాలు, 45 పోలింగ్ కేంద్రాలు, 31,765 మంది ఓటర్లు ఉన్నారు. ఉంగుటూరు మండలంలో 16 ఎంపీటీసీ స్థానాలు, 58 పోలింగ్ కేంద్రాలు, 44,134 మంది ఓటర్లు; ఉయ్యూరు మండలంలో 11 ఎంపీటీసీ స్థానాలు, 33 పోలింగ్ కేంద్రాలు, 29,966 మంది ఓటర్లు ఉన్నారు. జిల్లాలోని మొత్తం 26 మండలాల్లో 26 మండల ప్రజా పరిషత్తులు, 26 జడ్పీటీసీ ప్రాదేశిక నియోజకవర్గాలు, 352 ఎంపీటీసీ స్థానాలు, 1,266 పోలింగ్ కేంద్రాలు ఉండగా, మొత్తం ఓటర్ల సంఖ్య 9,98,054గా ఉందని కలెక్టర్ తెలిపారు.

**ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పాటించాలి**

ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన నేపథ్యంలో జిల్లా అధికారులు, ప్రజలు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పూర్తిస్థాయిలో పాటించాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రక్రియ ఎలాంటి అవాంతరాలు లేకుండా సక్రమంగా, ప్రశాంతంగా సాగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

# జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణలో ప్రతి అధికారి అప్రమత్తంగా వ్యవహరించాలి

- అసెంబ్లీ ఎన్నికల కంటే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణ మరింత క్లిష్టం
- ఎన్నికల సన్నద్ధతపై జిల్లా సాధారణ పరిశీలకులు కె.వి.ఎస్. చక్రధర్ బాబు, జిల్లా కలెక్టర్ డి.కె. బాలాజీ సమీక్ష

మచిలీపట్నం, అక్టోబర్ 19,(మనం న్యూస్): కృష్ణా జిల్లాలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి చేపట్టిన ఏర్పాట్లు, వివిధ నోడల్ అధికారుల సన్నద్ధతపై జిల్లా సాధారణ పరిశీలకులు కె.వి.ఎస్. చక్రధర్ బాబు, జిల్లా కలెక్టర్ డి.కె. బాలాజీ సంయుక్తంగా జిల్లా స్థాయి నోడల్ అధికారులతో విస్తృత సమీక్ష నిర్వహించి, పలు కీలక సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా సాధారణ పరిశీలకులు కె.వి.ఎస్. చక్రధర్ బాబు మాట్లాడుతూ, అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణ మరింత క్లిష్టమైనదని, ప్రతి అధికారి తనకు అప్పగించిన బాధ్యతలను పూర్తి అవగాహనతో, అప్రమత్తంగా, సమన్వయంతో నిర్వర్తించాలని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా ముందస్తు ప్రణాళికతో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు.

### మానవ వనరుల గుర్తింపు, రాండమైజేషన్ సకాలంలో పూర్తి చేయాలి

ఎన్నికల విధుల కోసం అవసరమైన సిబ్బంది వివరాలను పూర్తిస్థాయిలో సేకరించి, విధుల కేటాయింపునకు సంబంధించిన రాండమైజేషన్ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని మానవ వనరుల నిర్వహణ కమిటీని ఆదేశించారు. ఈ సందర్భంగా కమిటీ అధికారులు వివరాలు తెలియజేస్తూ, తొలి విడత రాండమైజేషన్ ఇప్పటికే పూర్తయిందని, రెండో విడత రాండమైజేషన్ను అక్టోబర్ 21న నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఇప్పటివరకు 632 మంది గెజిటెడ్ అధికారులు, 3,271 మంది ఇతర అధికారులు, 7,275 మంది నాన్ గెజిటెడ్ అధికారులు/సిబ్బందిని గుర్తించినట్లు వెల్లడించారు. ఎన్నికల విధులకు నియమితులైన సిబ్బందికి జారీ చేసే నియామక ఉత్తర్వుల్లోనే శిక్షణకు సంబంధించిన సమాచారాన్ని కూడా పొందుపరచనున్నట్లు తెలిపారు.

### పోలింగ్ సిబ్బందికి రవాణా సదుపాయాలు కల్పించాలి

ఎన్నికల విధుల నిర్వహణకు అవసరమైన వాహనాలు, బస్సులను తగిన సంఖ్యలో అందుబాటులో ఉంచాలని రవాణా శాఖ, ఆర్టీసీ అధికారులకు సూచించారు. పోలింగ్ సిబ్బంది, ఎన్నికల సామగ్రి తరలింపులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు కార్యాచరణ రూపొందించుకోవాలని ఆదేశించారు. అవసరమైన వాహనాలను సిద్ధంగా ఉంచినట్లు సంబంధిత అధికారులు తెలిపారు.

### ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై తక్షణ స్పందన

ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలకు సంబంధించి అందే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, వాస్తవాలను పరిశీలించి, నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలు తమ ఫిర్యాదులను సులభంగా నమోదు చేసుకునేందుకు ప్రత్యేక సెల్ఫోన్ నంబర్, ఈ-మెయిల్ ఐడీని అందుబాటులో ఉంచి, వాటి వివరాలను ప్రజలకు తెలియజేసేలా పత్రికా ప్రకటన విడుదల చేయాలని సూచించారు.

### పోలింగ్ సామగ్రి పంపిణీలో పకడ్బందీ ఏర్పాట్లు

పోలింగ్కు అవసరమైన సామగ్రి సేకరణ, కొనుగోలు, నిల్వ, పోలింగ్ అధికారులకు పంపిణీ చేసే ప్రక్రియలో ఎలాంటి లోపాలు లేకుండా పకడ్బందీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు అవసరమైన సామగ్రి సకాలంలో చేరేలా ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని సూచించారు.

### సమాచార వ్యవస్థ అప్రమత్తంగా పనిచేయాలి

ఎన్నికల నిర్వహణలో కమ్యూనికేషన్ వ్యవస్థ కీలకమని పేర్కొంటూ, సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పోలింగ్ ఏర్పాట్లు, సిబ్బంది హాజరు, రవాణా, ఇతర ఎన్నికల సంబంధిత సమాచారాన్ని ఎప్పటికప్పుడు సేకరించి, ఉన్నతాధికారులకు సకాలంలో అందించాలని తెలిపారు. జిల్లా స్థాయి నోడల్ అధికారులు, డివిజన్ స్థాయిలో ఆర్డీఓలు, డీఎల్డీఓలు, డీఎస్పీలతో సమన్వయ బృందాలను ఏర్పాటు చేసుకుని, మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సమాచార వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు. జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారుల మధ్య సమర్థవంతమైన సమాచార వారధిగా వ్యవహరిస్తూ, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు చేరవేయాలని ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో ప్రతి అంశాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ, అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించి, ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేలా సమష్టిగా కృషి చేయాలని జిల్లా సాధారణ పరిశీలకులు సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో జాయింట్ కలెక్టర్, ఎం నవీన్ కుమార్ జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్ఓ), కే శ్రీధర్ రెడ్డి జిల్లా స్థాయి నోడల్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో నిబంధనలు పక్కాగా అమలు చేయాలి



- నామినేషన్ల స్వీకరణ నుంచి ఓట్ల లెక్కింపు వరకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి
- జిల్లా ఎన్నికల అధికారులు, కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునీత వీడియో కాన్ఫరెన్స్

మచిలీపట్నం, అక్టోబర్ 19,(మనం న్యూస్): రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను పారదర్శకంగా, ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ శ్రీ అనిల్ చంద్ర పునీత జిల్లా ఎన్నికల అధికారులు, జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఈ మేరకు సోమవారం ఆయన రాష్ట్రవ్యాప్తంగా జిల్లా ఎన్నికల అధికారులు, కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, ఎన్నికల నిర్వహణకు సంబంధించి పలు కీలక సూచనలు చేశారు.

### నామినేషన్ల సందర్భంగా జరిగిన ఘటనలపై నివేదికలు పంపించాలి

నామినేషన్ల దాఖలు ప్రక్రియ సందర్భంగా కొన్ని జిల్లాల్లో చోటుచేసుకున్న సంఘటనలను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ప్రస్తావించారు. అటువంటి ఘటనలకు సంబంధించి జిల్లా యంత్రాంగం సమగ్ర నివేదికలు సమర్పిస్తే, బాధ్యులపై నిబంధనల మేరకు తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.ఈ సందర్భంగా కలెక్టరేట్ విసి హాల్ నుంచి కృష్ణా జిల్లా కలెక్టర్ శ్రీ డీకే బాలాజీ మాట్లాడుతూ, జిల్లాలో అవసరమైన కౌంటింగ్ టేబుళ్ల సంఖ్య అధికంగా ఉన్నందున, డివిజనల్ హెడ్క్వార్టర్లతో పాటు ఇతర అనువైన ప్రాంతాల్లో కూడా కౌంటింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసుకునేందుకు అనుమతి కోరినట్లు తెలిపారు. దీనిపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ స్పందిస్తూ, జిల్లా కలెక్టర్, ఎస్పీ, సంబంధిత అధికారులు భద్రతా ఏర్పాట్లు, ప్రాంగణాల అనుకూలత తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించి, పరస్పర సమన్వయంతో తగిన నిర్ణయం తీసుకోవచ్చని సూచించారు.

### పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాలపై నిర్ణయం

ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సదుపాయాలు కల్పించేందుకు ఫెసిలిటేషన్ కేంద్రాలను అనువైన ప్రదేశాల్లో ఏర్పాటు చేయాలని కమిషనర్ తెలిపారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్, ఎస్పీ, సంబంధిత అధికారులు చర్చించి, సిబ్బందికి సౌకర్యవంతంగా ఉండేలా తగిన నిర్ణయం తీసుకోవచ్చని సూచించారు. ఎన్నికల నిర్వహణలో ప్రతి దశలోనూ పారదర్శకత, జవాబుదారీతనం, భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ, రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పక్కాగా అమలు చేయాలని ఆయన స్పష్టం చేశారు. వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా సాధారణ పరిశీలకులు కె వి ఎస్ చక్రధర బాబు, జిల్లా ఎస్పీ వి విద్యాసాగర్ నాయుడు, జాయింట్ కలెక్టర్ ఎం నవీన్, సహాయ కలెక్టర్ నమ్రత అగర్వాల్, డిఆర్ఓ కే శ్రీధర్ రెడ్డి, జిల్లా నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# విజయదశమి వేళ శ్రీ రాజరాజేశ్వరీ దేవిగా జగన్మాత దర్శనం

- వైభవంగా ముగింపు వేడుకలు
- నేడు తెల్లవారుజామున 2:30 గంటల నుంచే భక్తులకు అమ్మవారి దర్శనం - ప్రణాళిక సిద్ధం చేసిన దేవస్థానం
- ఉదయం 10:30 గంటలకు దసరా ఉత్సవాల మహా పూర్ణాహుతి
- మధ్యాహ్నం 1:00 నుండి 2:00 గంటల మధ్య శ్రీ అమ్మవారిని దర్శించుకోనున్న రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్
- సాయంత్రం కృష్ణా నదిలో నయనానందకరంగా హంసవాహన తెప్పోత్సవం - అనంతరం వన్ టౌన్ పోలీస్ స్టేషన్కు ఊరేగింపు
- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ), ఈవో వి.కె. శీనా నాయక్




విజయవాడ, 19 అక్టోబర్,( మనం న్యూస్) : శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో అత్యంత వైభవోపేతంగా జరుగుతున్న దసరా శరన్నవరాత్రి మహోత్సవాల ముగింపు రోజైన విజయదశమి పర్వదిన ఏర్పాట్లపై ఆలయ పాలకమండలి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ), చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ వి. త్రినాథరావు, కార్యనిర్వహణాధికారి వి.కె. శీనా నాయక్, ఆలయ స్థానాచార్యులు విష్ణుభట్ల శివప్రసాద్ శర్మ సోమవారం సాయంత్రం మీడియాతో మాట్లాడారు. విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని జగన్మాత శ్రీ కనకదుర్గ అమ్మవారు సకల భువనాల అధీశ్వరి అయిన శ్రీ రాజరాజేశ్వరీ దేవి దివ్యాలంకారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. ప్రతిరోజూ కంటే ముందుగానే ఆలయం తెరవడానికి పకడ్బందీ ప్రణాళిక రూపొందించామని, తెల్లవారు జామున 2:30 నుండి 3:00 గంటల మధ్య నుంచే భక్తులకు అమ్మవారి దివ్య దర్శనం కల్పించబడుతుందని ఈవో శీనా నాయక్ తెలిపారు. నవరాత్రుల సందర్భంగా యాగశాలలో శాస్త్రోక్తంగా సాగుతున్న హోమ క్రతువులు విజయదశమి నాడు ఉదయం 10:30 గంటలకు నిర్వహించే 'మహా పూర్ణాహుతి'తో పరిసమాప్తమవుతాయి. అనంతరం మధ్యాహ్నం వేళ యథావిధిగా అమ్మవారికి మహానివేదన సమర్పించబడుతుంది. మంగళవారం మధ్యాహ్నం 1:00 నుండి 2:00 గంటల మధ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ ఇంద్రకీలాద్రికి విచ్చేసి శ్రీ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. సాయంత్రం 3:45 గంటలకు శ్రీ మల్లేశ్వర స్వామి వారి ఆలయం నుండి ఆదిదంపతుల నగరోత్సవ ఊరేగింపు ప్రారంభమై కృష్ణా తీరానికి చేరుకుంటుంది. సాయంత్రం 5:30 నుండి 6:30 గంటల మధ్య పవిత్ర కృష్ణా నదీ జలాలలో విద్యుద్దీప శోభితమైన హంసవాహనంపై స్వామి, అమ్మవార్ల నయనానందకరమైన 'దివ్య తెప్పోత్సవం' అత్యంత వైభవంగా నిర్వహించబడుతుంది.ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ) మాట్లాడుతూ.. సాయంత్రం వేళ ఇంద్రకీలాద్రిపై పంచహారతులు సంప్రదాయబద్ధంగా యథావిధిగా నిర్వహించబడతాయన్నారు. కృష్ణా నదిలో తెప్పోత్సవం వైభవంగా పూర్తయిన పిమ్మట, ప్రాచీన సంప్రదాయాన్ని అనుసరిస్తూ ఉత్సవ మూర్తులను మంగళవాయిద్యాల నడుమ వన్ టౌన్ పోలీస్ స్టేషన్కు ఊరేగింపుగా తీసుకువెళ్లడం జరుగుతుందని, అక్కడ ప్రత్యేక పూజలు స్వీకరించిన అనంతరం తిరిగి కొండపైకి చేరుకుంటాయని వెల్లడించారు. భక్తులందరూ ఈ ముగింపు వేడుకలను శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో దర్శించి అమ్మవారి కృపాకటాక్షాలు పొందాలని కోరారు.



# ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణే లక్ష్యం

- **ఎన్నికల ప్రక్రియ ప్రారంభం నుంచి ముగింపు వరకు పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలి.**
- **అధికారులందరూ సమన్వయంతో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి.**
- **జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ.**

**విజయవాడ: అక్టోబర్ 19,(మనం న్యూస్):** గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థల 2వ సాధారణ ఎన్నికలు-2026ను ప్రశాంత వాతావరణంలో, పూర్తి పారదర్శకతతో, నిష్పక్షపాతంగా నిర్వహించడమే లక్ష్యంగా అన్ని ముందస్తు ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని ఎన్టీఆర్ జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ, ప్రజలు, ఓటర్ల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థల 2వ సాధారణ ఎన్నికలు-2026 నిర్వహణ, ఎన్నికల ఏర్పాట్లపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా సోమవారం జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలు, ఎన్నికల సాధారణ పరిశీలకులు, వ్యయ పరిశీలకులు, మున్సిపల్ కమిషనర్లు, జడ్పీ సీఈవోలు, డీపీవోలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉన్నతస్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లు, అధికార యంత్రాంగం నిర్వహించాల్సిన బాధ్యతలు, శాంతిభద్రతల పరిరక్షణ, ఎన్నికల నియమావళి అమలు, ఎన్నికల వ్యయ పర్యవేక్షణ, ఫిర్యాదుల పరిష్కారం తదితర అంశాలపై సమీక్షించారు. ఎన్నికల నిర్వహణలో సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ, ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనలను పక్కాగా అమలు చేయాలని సూచించారు. సమీక్షా సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ జి. లక్ష్మీశ మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియ ప్రారంభం నుంచి పూర్తయ్యే వరకు శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా కట్టుదిట్టమైన ముందస్తు చర్యలు చేపట్టాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని, క్షేత్రస్థాయిలో పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని పేర్కొన్నారు. సామాన్య ప్రజలు, ఓటర్లు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పటిష్టమైన భద్రతా ప్రణాళికను అమలు చేయాలని స్పష్టం





చేశారు. ఎన్నికల నిర్వహణలో విధులు నిర్వర్తించే ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను పాటిస్తూ, ఎలాంటి పక్షపాతానికి తావులేకుండా విధులు నిర్వహించాలని తెలిపారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయడంతోపాటు, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎన్నికల నిర్వహణను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యానికి తావులేకుండా, అప్పగించిన బాధ్యతలను సకాలంలో సమర్థవంతంగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు, ఎన్నికల వ్యయ పరిమితుల పాటింపు, ఇతర ఎన్నికల సంబంధిత అంశాలపై సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఎన్నికల నిబంధనల ఉల్లంఘనలకు సంబంధించి అందే ఫిర్యాదులను నిబంధనల ప్రకారం పరిశీలించి, తగిన చర్యలు తీసుకునేలా వ్యవస్థను అప్రమత్తంగా ఉంచాలని సూచించారు. ప్రజలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలు, ఎన్నికల వ్యయ పరిమితులు, ఇతర ఎన్నికల సంబంధిత ఫిర్యాదులపై ఎన్నికల సాధారణ పరిశీలకులు, వ్యయ పరిశీలకులను ఫోన్ లేదా ఈ-మెయిల్ ద్వారా నేరుగా సంప్రదించవచ్చని తెలిపారు. సాధారణ పరిశీలకులు నాగ లక్ష్మీ. యస్, ఐఏఎస్., సెల్ నెంబర్. 7680980032, mdapgenco2025gmail.com, వ్యయ పరిశీలకులు యం.శివ ప్రసాద్, ఐఎఫ్ఎస్ సెల్ నెంబర్. 9866238885, ssluckysivagmail.com ను సంప్రదించవచ్చు అన్నారు. అలాగే ఎన్నికల వ్యయ పరిశీలకులు కార్యాలయం విజయవాడ జిల్లా పరిషత్ కార్యాలయం నందు ఏర్పాటు చేయటమైనదని తెలిపారు. ఎన్నికల విధుల నిర్వహణలో గానీ, క్షేత్రస్థాయిలో ఎన్నికల ఏర్పాట్ల సమయంలో గానీ ఎలాంటి సమస్యలు, ఇబ్బందులు తలెత్తినా వాటిని ఆలస్యం చేయకుండా వెంటనే జిల్లా ఎన్నికల అధికారి దృష్టికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. సమస్యలను సకాలంలో గుర్తించి, సంబంధిత శాఖల సమన్వయంతో పరిష్కరించడం ద్వారా ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో ఎదురయ్యే ప్రతి అంశాన్ని బాధ్యతాయుతంగా పరిష్కరిస్తూ, ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ముందుకు సాగాలని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యబద్ధమైన ఎన్నికలకు ప్రజల సహకారం అవసరం ఎన్నికల పవిత్రతను కాపాడుతూ ప్రజాస్వామ్య విలువలకు అనుగుణంగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు, రాజకీయ పార్టీలు, ప్రజలు సమిష్టిగా సహకరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ కోరారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, నిష్పక్షపాత ధోరణి, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ఈ ఉన్నతస్థాయి సమీక్షా సమావేశంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎస్.నాగలక్ష్మి, వ్యయ పరిశీలకులు ఏం.శివప్రసాద్, ఎన్టీఆర్ జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్.ఎం.ధ్యాన్చంద్, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# బరితెగించిన పచ్చమూకలు.. వంతపాడిన పోలీసులు!



**రాష్ట్రవ్యాప్తంగా నామినేషన్ల పరిశీలనలో కూటమి దౌర్జన్యాలు**

**నామినేషన్ పత్రాలు చించివేత.. అభ్యర్థులపై దాడులు.. కిడ్నాప్ల కలకలం**

**కుప్పంలో చైర్మన్ అభ్యర్థి కిడ్నాప్.. తాడిపత్రిలోనూ అభ్యర్థి అదృశ్యం**

**ప్రొద్దుటూరు, ఆత్మకూరులో నామినేషన్ పత్రాలు చించివేత**

**రాజంపేటలో ఆమోదించిన నామినేషన్ తిరస్కరణ..**

## మదనపల్లిలో అధికారిపై దాడి

**తాడేపల్లి,అక్టోబర్,19,(మనం ప్రతినిధి):** రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల పరిశీలన సందర్భంగా పలు ప్రాంతాల్లో ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. వైయస్ఆర్సీపీ అభ్యర్థుల నామినేషన్ పత్రాలను లాక్కొని చించివేయడం, అభ్యర్థులపై దాడులకు దిగడం, కిడ్నాప్ ఘటనలు చోటుచేసుకోవడం కలకలం రేపాయి. కుప్పంలో వైయస్ఆర్సీపీ చైర్మన్ అభ్యర్థి విజయ్కుమార్ కిడ్నాప్ వ్యవహారం, తాడిపత్రిలో అభ్యర్థి మహమ్మద్ జాఫర్ అదృశ్యమైన ఘటన, ప్రొద్దుటూరు, ఆత్మకూరులో నామినేషన్ పత్రాల చించివేత, రాజంపేటలో తొలుత ఆమోదించిన నామినేషన్ తిరస్కరణ వివాదం ఎన్నికల ప్రక్రియపై ఆందోళన కలిగించాయి. అడ్డుకోవాల్సిన పోలీసులు అధికార పార్టీకి వంతపాడటం ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగా వైయస్ఆర్సీపీ శ్రేణులు అభిప్రాయపడుతున్నాయి. అభ్యర్థులకు రక్షణ కల్పించి, నామినేషన్ల పరిశీలనను నిష్పక్షపాతంగా నిర్వహించాలని, ఘటనలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాయి.

## ప్రాంతాల వారీగా ముఖ్య ఘటనలు

24వ వార్డు వైయస్ఆర్సీపీ అభ్యర్థి కోట్ల షఫీ ఇంటిపై దాడి చేసి ఫర్నీచర్ ధ్వంసం చేసినట్లు పార్టీ శ్రేణులు తెలిపాయి. మొదటి వార్డు అభ్యర్థి మహమ్మద్ జాఫర్ను కిడ్నాప్ చేసినట్లు వెల్లడించాయి. బెదిరింపుల కారణంగా ఐదు వార్డుల్లో అభ్యర్థులు నామినేషన్లు వేయలేకపోయారని పేర్కొన్నాయి.ముఖ్యమంత్రి చంద్రబాబు సొంత నియోజకవర్గమైన కుప్పంలో వైయస్ఆర్సీపీ చైర్మన్ అభ్యర్థి విజయ్కుమార్ను కారులో కిడ్నాప్ చేసినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. వైయస్ఆర్సీపీ ఇన్చార్జి, ఎమ్మెల్సీ భరత్ నివాసంపై దాడి జరిగినట్లు పేర్కొన్నాయి. 11వ వార్డు అభ్యర్థి జయశంకర్, 20వ వార్డు అభ్యర్థి జయంత్పై దాడిలో వారికి తలపై తీవ్ర గాయాలయ్యాయని తెలిపాయి. మున్సిపల్ కార్యాలయం వద్ద భారీగా టీడీపీ శ్రేణులు మోహరించడంతో ఉద్రిక్తత నెలకొంది.చిత్తూరులో వైయస్ఆర్సీపీ కార్యాలయంపై టీడీపీ శ్రేణులు రాళ్ల దాడికి పాల్పడినట్లు సమాచారం. ఘటనపై పోలీసులు స్పందించాలని, పార్టీ కార్యాలయాలకు, కార్యకర్తలకు రక్షణ కల్పించాలని వైయస్ఆర్సీపీ శ్రేణులు కోరాయి. మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి పోరెడ్డి నరసింహారెడ్డి నామినేషన్ పత్రాలను లాక్కొని చించివేసినట్లు వైయస్ఆర్సీపీ శ్రేణులు తెలిపాయి. స్క్రూటినీకి వెళ్తున్న అభ్యర్థులను పోలీసులు అడ్డుకోవడం, కార్యకర్త రాజశేఖర్పై లాఠీచార్జి జరగడంతో ఆయన కంటికి తీవ్ర గాయమైందని పేర్కొన్నాయి. ఘటనను నిరసిస్తూ మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్రెడ్డి, చైర్మన్ అభ్యర్థి మున్సిపల్ కార్యాలయం ఎదుట బైఠాయించారు. నామినేషన్ల పరిశీలనలో పాల్గొనేందుకు వెళ్తున్న వైయస్ఆర్సీపీ నేతలను పోలీసులు అడ్డుకోవడంతో మున్సిపల్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత నెలకొంది. ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధా ఈ పరిణామాలపై అభ్యంతరం వ్యక్తం చేశారు. నామినేషన్ల సందర్భంగా జరిగిన అల్లర్లకు సంబంధించి జిల్లావ్యాప్తంగా సుమారు వెయ్యి మందిపై కేసులు నమోదైనట్లు మహానాడు మీడియా కథనం పేర్కొంది. ఎంపీ వైఎస్ అవినాష్రెడ్డితో పాటు మరో 500 మందిపై కేసులు నమోదైనట్లు తెలిపింది. పోలీసుల కాల్పులు, స్టన్ షెల్స్, స్మోక్ షెల్స్ ప్రయోగానికి సంబంధించిన వివరాలనూ ఆ కథనం వెల్లడించింది. మున్సిపల్ కార్యాలయంలో నామినేషన్ల పరిశీలన సందర్భంగా వైయస్ఆర్సీపీ కౌన్సిలర్ అభ్యర్థుల పత్రాలను లాక్కునేందుకు టీడీపీ శ్రేణులు ప్రయత్నించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఎంపీ శబరి, టీడీపీ నేత ఏవీ సుబ్బారెడ్డి కార్యాలయంలో హంగామా సృష్టించినట్లు పేర్కొన్నాయి. మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్రెడ్డిపై దాడికి ప్రయత్నించడంతో పాటు, వైయస్ఆర్సీపీ అభ్యర్థులకు అండగా నిలిచిన న్యాయవాది ఫణీంద్ర శర్మపై దాడి జరిగినట్లు తెలిపాయి. వైయస్ఆర్సీపీ చైర్మన్ అభ్యర్థి డాక్టర్ ప్రియాంక నామినేషన్ పత్రాలను టీడీపీ నాయకుడు యుగంధర్రెడ్డి చించివేసినట్లు సమాచారం. దీనిపై మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి మున్సిపల్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. ఆయన వర్గీయులకు, పోలీసులకు మధ్య తోపులాటతో ఉద్రిక్తత నెలకొంది.

## ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించాలి

నామినేషన్ల పరిశీలనలో అభ్యర్థులకు సమాన అవకాశాలు కల్పించడం, నామినేషన్ పత్రాలకు రక్షణ కల్పించడం, అభ్యంతరాలను నిబంధనల ప్రకారం పరిష్కరించడం ఎన్నికల అధికారుల బాధ్యత. రాష్ట్రవ్యాప్తంగా చోటుచేసుకున్న ఘటనలపై నిష్పాక్షిక విచారణ జరిపి, కిడ్నాప్ ఘటనలపై తక్షణ చర్యలు తీసుకోవాలని, దాడులకు బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని వైయస్ఆర్సీపీ శ్రేణులు కోరుతున్నాయి.

## బ్యాలెట్‌పై బాబుకు నమ్మకం లేదు.. బుల్లెట్లపైనే ఆశలు!

- అలాంటప్పుడు ఎన్నికలు ఎందుకు?
- ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న కూటమి ప్రభుత్వం
- లేళ్ల అప్పిరెడ్డి ధ్వజం



**విజయవాడ,అక్టోబర్,19,(మనం న్యూస్):** స్థానిక ఎన్నికల నామినేషన్లు, స్క్రూటీని సందర్భంగా రాష్ట్రంలో సాగుతున్న అధికార పార్టీ అరాచకాలపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్‌ఈసీ)ను వైయస్సార్సీపీ నేతలు, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే, ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు టీజేఆర్ సుధాకర్బాబు, లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మనోహర్రెడ్డి, ఎంప్లాయిస్ అండ్ పెన్షనర్స్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు నలమారు చంద్రశేఖర్రెడ్డి, గ్రీవెన్స్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు అంకంరెడ్డి నారాయణమూర్తి, ఎస్సీ సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యోహాన్ రాజు, బొందిలి విభాగం నాయకుడు నరేంద్రసింగ్ తదితరులు కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం ఎస్‌ఈసీ కార్యాలయం వద్ద పార్టీ ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి మీడియాతో మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజాస్వామ్యబద్ధంగా గెలవాల్సిన కూటమి ప్రభుత్వం, అధికార బలాన్ని అడ్డుపెట్టుకుని వైయస్ఆర్సీపీ అభ్యర్థుల నామినేషన్లను అడ్డుకుంటోందని వైయస్ఆర్సీపీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి మండిపడ్డారు. చంద్రబాబుకు బ్యాలెట్ నమ్మకం లేక బుల్లెట్లనే నమ్ముకున్నారని, అలాంటప్పుడు ఎన్నికలు ఎందుకు నిర్వహిస్తున్నారని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించలేని ప్రభుత్వం ప్రజల తీర్పును ఎలా గౌరవిస్తుందని నిలదీశారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్లు, పరిశీలన ప్రక్రియ సందర్భంగా అధికార పార్టీ నేతలు అడ్డంకులు సృష్టిస్తున్నారని, వారికి పోలీసులు వత్తాసు పలుకుతున్నారని వైయస్ఆర్సీపీ నేతలు రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పార్టీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్బాబు, నారాయణమూర్తి తదితరులు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ను కలిసి వినతిపత్రంతో పాటు వీడియోలు, ఇతర సాక్ష్యాధారాలను పెన్డ్రైవ్లో అందజేశారు. మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 22 ప్రాంతాల్లో వైయస్ఆర్సీపీ అభ్యర్థుల నామినేషన్ల అడ్డగింతలు, దాడులు, పత్రాల చించివేతకు సంబంధించిన వీడియోలు, సాక్ష్యాధారాలను ఎస్‌ఈసీకి అందజేశాం. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఇప్పటికైనా మేల్కొని నామినేషన్ల అడ్డగింతలు, దాడులపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ తదితర స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలి. ప్రతి అభ్యర్థికి నామినేషన్ దాఖలు చేసే అవకాశం కల్పించి, ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలి అని లేళ్ల అప్పిరెడ్డి స్పష్టం చేశారు.

## ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నాం..

- గుంటూరు కార్పొరేషన్ను భారీ మెజారిటీతో కైవసం చేసుకుంటాం
- ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**గుంటూరు పశ్చిమ అక్టోబర్ :19 (మనం న్యూస్ (ప్రతినిధి)** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండున్నరేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వేగవంతం చేసి ప్రజల మన్ననలు పొందుతోందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే, టీడీపీ పొలిట్బ్యూరో సభ్యురాలు గళ్ళా మాధవి అన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు.సోమవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో చెప్పాం.. చేస్తున్నాం. పోస్టర్ను ఎమ్మెల్యే గళ్ళా మాధవి,ఎన్డీయే కూటమి మేయర్ అభ్యర్థి కోవెలమూడి లక్ష్మీ అపర్ణ,ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ (ఏపిటీఎస్) చైర్మన్ మన్నవ మోహనకృష్ణ, నిమ్మల శేషయ్య, పార్టీ పరిశీలకుడు చిరుమామిళ్ల మధుబాబు తదితరులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గళ్ళా మాధవి మాట్లాడుతూ.రాష్ట్రంలో రహదారులు, మౌలిక సదుపాయాల అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని,ఉద్యోగ కల్పన, రైతులు, మహిళలు, పిల్లలు, యువత సహా అన్ని వర్గాలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని తెలిపారు. గుంటూరు నగరపాలక సంస్థ మేయర్ అభ్యర్థిగా కోవెలమూడి లక్ష్మీ అపర్ణకు అవకాశం కల్పించడం సంతోషకరమన్నారు.ఎంతో చరిత్ర, ప్రాధాన్యం కలిగిన గుంటూరు నగరపాలక సంస్థకు మహిళ మేయర్గా ఎన్నిక కానుండటం గర్వకారణమని పేర్కొన్నారు.మహిళలకు ప్రాధాన్యం కల్పిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయం అభినందనీయమన్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో తనకు లభించిన ప్రజాభిమానంతో పాటు అంతకుమించిన మెజారిటీతో లక్ష్మీ అపర్ణను గెలిపించుకుంటామని.గళ్ళా మాధవి ధీమా వ్యక్తం చేశారు. కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ అభ్యర్థుల విజయానికి కృషి చేస్తారని చెప్పారు.వార్డులవారీగా కూటమి ధర్మాన్ని పాటిస్తూ, అన్ని పార్టీల నాయకులతో చర్చించి అభ్యర్థుల ఎంపిక చేపట్టామని తెలిపారు. అందరి సహకారంతో గుంటూరు కార్పొరేషన్ను భారీ మెజారిటీతో కైవసం చేసుకుంటామని స్పష్టం చేశారు.ఎన్నికల్లో విజయం సాధించిన అనంతరం గుంటూరు నగరాన్ని మరింత అభివృద్ధి చేసి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా కృషి చేస్తామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్, ఎంపీ డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తదితరులకు ఈ సందర్భంగా గళ్ళా మాధవి కృతజ్ఞతలు తెలిపారు. మేయర్ అభ్యర్థి కోవెలమూడి లక్ష్మీ అపర్ణ మాట్లాడుతూ.స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు కూటమి ప్రభుత్వం మంచి అవకాశం కల్పించిందన్నారు. మహిళలకు ప్రాధాన్యం ఇచ్చే క్రమంలో తనకు మేయర్ అభ్యర్థిగా అవకాశం దక్కడం ఆనందంగా ఉందని తెలిపారు. కూటమి నాయకులు, కార్యకర్తల సహకారంతో భారీ మెజారిటీతో విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు.గుంటూరు నగర అభివృద్ధి విషయంలో రాజీ పడకుండా పనిచేస్తానని స్పష్టం చేశారు.

## చెప్పాముచేస్తున్నాము ప్రజలకు చూపిస్తున్నాము

**– ఎమ్మెల్యే డా. బూర్ల రామాంజనేయులు**



**గుంటూరు అక్టోబర్ :19 (మనం న్యూస్ (ప్రతినిధి):** కూటమి ప్రభుత్వ ఆదేశాల మేరకు గుంటూరులోని నియోజకవర్గ క్యాంపు కార్యాలయం నందు 'చెప్పాం - చేస్తున్నాం' పోస్టర్ను ఆవిష్కరించిన ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యుడు డా. బూర్ల రామాంజనేయులు పాల్గొన్నారు.గత రెండు సంవత్సరాల నాలుగు నెలల్లో ప్రత్తిపాడు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రధానంగా మూడు అంశాలుగా ప్రజల ముందుకు తీసుకెళ్తున్నాం. ఉద్యోగాల విషయంలో మూడు జాబ్ మేళాల ద్వారా 1,338 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాం. మరో 1,000 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నాం.ఇవి ప్రభుత్వ ఉద్యోగాలు కాదు. యువతకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా చేపట్టిన కార్యక్రమాలు.2. సూపర్ సిక్స్ ద్వారా కుటుంబాలకు ప్రయోజనాలు పెన్షన్ల విషయానికి వస్తే, ప్రత్తిపాడు నియోజకవర్గంలో దాదాపు 35 వేల మందికి పైగా ప్రతి నెల పెన్షన్లు అందిస్తున్నాం.రూ.4,000, రూ.6,000, రూ.10,000, రూ.15,000 వరకు వివిధ కేటగిరీలలో పెన్షన్లు అందుతున్నాయి. ప్రత్తిపాడు హెడ్క్వార్టర్స్లో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ ద్వారా ఇప్పటివరకు దాదాపు 7 లక్షల మందికి భోజన సదుపాయం అందించాం.3. మౌలిక సదుపాయాలు - అభివృద్ధి కార్యక్రమాలు రోడ్ల విషయానికి వస్తే, ప్రత్తిపాడు నియోజకవర్గంలో దాదాపు 16.32 కిలోమీటర్ల సీసీ రోడ్లు నిర్మించాం. మరో 15.7 కిలోమీటర్ల మేర రోడ్లు నిర్మాణంలో ఉన్నాయి. దాదాపు 90 కిలోమీటర్ల బీటీ రోడ్లు నిర్మించాం. మరో 5 కిలోమీటర్ల రోడ్లు నిర్మాణంలో ఉన్నాయి.400 వీధి దీపాలు ఏర్పాటు చేశాం. మరో 15 నిర్మాణంలో ఉన్నాయి.30 పాఠశాలలను అభివృద్ధి చేశాం. మరో 22 పాఠశాలల్లో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్నాం. అందుకే మేము ధైర్యంగా ప్రజల ముందుకు వస్తున్నాం.గత ప్రభుత్వ హయాంలో ప్రజలకు ఇచ్చిన హామీలకు, ప్రస్తుతం మేము చేస్తున్న అభివృద్ధికి ప్రజలే తేడాను గమనిస్తున్నారు.అందుకే రాబోయే ఎన్నికల్లో ప్రతి పంచాయతీలో,ప్రతి మండలంలో, ప్రతి జిల్లా పరిషత్లో,ప్రతి పురపాలక సంస్థలో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రజలు తీర్పు ఇవ్వబోతున్నారు.ఇది మా నమ్మకం కాదు ప్రజలపై మాకున్న విశ్వాసం.మేము ప్రజలకు ఏం చెప్పామో,ఆ మాటలను నిలబెట్టుకుంటూ ఏం చేస్తున్నామో ప్రజలు గమనిస్తున్నారు.చెప్పిన మాటలను చేతల్లో చేసి చూపించాం.అందుకే ఈ ఎన్నికల్లో మాకు ఓటు అడిగే అర్హత ఉందని ధైర్యంగా ప్రజల ముందుకు వస్తున్నాం.

## ఈ నెల 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం



- ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ఏఎస్ఎల్ సమావేశం
- ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఐపీఎస్

**గుంటూరు, అక్టోబర్ 19: (మనం న్యూస్ ప్రతినిధి )**ఈ నెల 21న మంగళగిరిలోని 6వ ఏపీఎస్పీ బెటాలియన్ పరేడ్ గ్రౌండ్లో నిర్వహించనున్న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరయ్యే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని, సోమవారం ఉదయం 11:30 గంటలకు గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఐపీఎస్, ఆధ్వర్యంలో ఏఎస్ఎల్ సమావేశం నిర్వహించారు.అనంతరం జిల్లా ఎస్పీ,జిల్లా జాయింట్ కలెక్టర్, ఐఎస్డబ్ల్యూఎస్పీ ఆరిఫ్ హఫీజ్, తదితర అధికారులు కార్యక్రమ వేదిక,పరేడ్ గ్రౌండ్, అతిథుల రాకపోకల మార్గాలు,పార్కింగ్ ప్రదేశాలు,ట్రాఫిక్ నియంత్రణ ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పోలీసు అమరవీరుల త్యాగాలను ప్రతిబింబించేలా ఏర్పాటు చేయనున్న ప్రత్యేక స్టాళ్లను కూడా పరిశీలించారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరయ్యే ప్రముఖులు, న్యాయమూర్తులు, పోలీసు ఉన్నతాధికారులు,ఇతర అతిథులు, పోలీసు అమరవీరుల కుటుంబాలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. వేదిక,కూర్చునే సదుపాయాలు, వైద్య శిబిరాలు,తాగునీరు, మరుగుదొడ్లు తదితర మౌలిక సదుపాయాలను సమకూర్చాలని ఆదేశించారు. భద్రతా ఏర్పాట్లు,ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ నిర్వహణలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీ బెటాలియన్ కమాండెంట్ అధికారి మురళి,సీఎం సెక్యూరిటీ వింగ్ ఎస్పీ భద్రయ్య, అదనపు ఎస్పీ ఏ.టి.వి.రవికుమార్,ఏపీఎస్పీ బెటాలియన్ అదనపు కమాండెంట్,స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ అలహరి శ్రీనివాస్, నార్త్ డీఎస్పీ వెంకటేశ్వర్లు, స్పెషల్ బ్రాంచ్ సిఐ 2 మల్లికార్జున్ రావు,మంగళగిరి రూరల్ సీఐ బ్రహ్మం, మంగళగిరి రూరల్ పీస్ సీఐ సీహెచ్.వెంకట్,పోలీసు మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి మహిళ తమ ఉత్పత్తులకు ఒక బ్రాండ్ ఇమేజ్ కల్పించటమే నేషనల్ సరస్ మేళా లక్ష్యం

**విజయవాడ, అక్టోబర్ 19,(మనం ప్రతినిధి)** :మహిళలు తమ ఉత్పత్తులను ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు సాధించేలా, తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకునేలా ఇటువంటి మేళాలు దోహదపడతాయని ప్రహ్లాద్ కాకర్ తెలిపారు. విజయవాడలోని పున్నమి ఘాట్లో నిర్వహిస్తున్న నేషనల్ సారస్ మేళా-2026 సోమవారం నిర్వహించిన వర్క్ షాప్ లో ఇండియా స్మాల్ అండ్ మీడియం ఎంటప్రైజెస్ ఫోరం చైర్మన్, బ్రాండ్ గురు ప్రహ్లాద్ కాకర్, ముంబై అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ అపర్ణ రావు లు పాల్గొని ఔత్సాహిక మహిళ ఇంటర్ పెన్యూర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు.. ఈ సందర్భంగా ప్రహ్లాద్ కాకర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి ఇంటికి ఒక మహిళ ఎంటర్ప్రెన్యూర్ తయారు కావాలన్నా సంకల్పంతో ముందుకు సాగుతున్నారని కొనియాడారు. అనుగుణంగా మహిళ ఎంటర్ప్రెన్యూర్లు కు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.. అందులో భాగంగానే నేషనల్ సరస్ మేళాను ఈ ఏడాది మొట్టమొదటిసారిగా ఢిల్లీ వెలుపల విజయవాడలో జాతీయస్థాయిలో నిర్వహిస్తున్నారు అని చెప్పారు. రాష్ట్రంలోని మహిళలు రాష్ట్ర అభివృద్ధిలో చేదోడుగా నిలవాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కలను నిజం చేసి తమ సత్తా చాటాలని మహిళలకు పిలుపునిచ్చారు. ఎంటర్ప్రెన్యూర్గా తమ లైఫ్ ను ప్రారంభించే మహిళలు తమ ఉత్పత్తులకు ఒక బ్రాండ్ కల్పించుకోవడం చాలా అవసరం అని అన్నారు. తమ ఉత్పత్తులకు బ్రాండింగ్ ఏర్పడాలి అంటే వినూత్న ఆలోచనలతో ముందుకు సాగాలని సూచించారు. నేడు మహిళలు అన్ని రంగాల్లో తమ సత్తా చాటుతున్నారని, వారిని ఆదర్శంగా తీసుకుని ఔత్సాహిక మహిళా పారిశ్రామికవేత్తలు అడుగులు వేయాలన్నారు. బ్రాండ్ అంటే వినియోగదారుల్లో ఒక నమ్మకం కల్పించటమేనని తెలిపారు . ఉదాహరణకు తల్లిదండ్రులు తమ పిల్లలకు పేరు పెట్టే విషయం నుంచి వారికి నేర్పించే మంచి విషయాలు, చదువు, క్రమశిక్షణ ఎంత శ్రద్ధగా నిర్వహిస్తామో.. అంతే శ్రద్ధగా ఎంటర్ప్రెన్యూర్లు తమ ప్రొడకట్స్ మార్కెట్లో మార్కెటింగ్ చేయటంలో చూపించగలగాలి అని సూచించారు. ఒక్కసారి బ్రాండ్ బిల్డింగ్ అయితే ఇక వెనుతిరిగి చూసుకోవాల్సిన అవసరం లేదన్నారు. మహిళలు మన విజయం మన చేతుల్లోనే ఉంది అన్న నమ్మకంతో ముందుకు సాగాలన్నారు. మన అభివృద్ధిపై ఎప్పటికప్పుడు మనమే పోటీ దారులుగా నిలవాలన్నారు. బ్రాండ్ బిల్డింగ్ తో పాటు ఆ ఉత్పత్తుల కవర్ ప్యాకింగ్ కూడా చాలా ముఖ్యమైన అంశం అని తెలిపారు. ప్రోడక్ట్ ప్యాకింగ్ అంటే ఎక్కువ ఖర్చుతో చేయాల్సిన పనిలేదని మనకు అందుబాటులో ఉన్న వనరులతోనే ప్రోడక్ట్ పై నమ్మకం కలిగేలా ప్యాకింగ్ చేయటం వలన వినియోగదారులను ఆకట్టుకోవచ్చు అన్నారు. అటుపై మార్కెటింగ్ పై పూర్తి దృష్టి సారించాలని సూచించారు. ప్రోడక్ట్ గొప్పతనం వినియోగదారులకు తెలియజేయుటంలోనే అసలు టెక్నిక్ దాగి ఉందన్నారు. ఎంటర్టైన్యూర్ గా ఎదగడంలో మహిళలకు ఎక్కువ అవకాశాలు ఉన్నాయన్నారు. మహిళలు కష్టాలను తట్టుకునే గుణాన్ని కలిగి ఉంటారని, సహనంతో వ్యాపారం నిర్వహిస్తారని అందుకే వారికి విజయాలు సొంతమవుతాయని అన్నారు. అనంతరం స్మాల్ అండ్ మీడియం ఎంటప్రైజెస్ అధికారులు ఔత్సాహిక మహిళ వ్యాపారవేత్తలకు తమ వ్యాపారంలో ఉన్నతిని సాధించడానికి అవసరమైన సలహాలు, సూచనలు అందించారు. వ్యాపార రంగంలో వారు ఎదుర్కొంటున్న సమస్యలను విని వాటికి అవసరమైన పరిష్కారాలను కూడా తెలియపరిచారు. కార్యక్రమంలో స్మాల్ అండ్ మీడియం ఎంటప్రైజెస్ (యస్,యం.ఈ) ఏపీ డైరెక్టర్ లు షీలా శ్రీనివాస్, భవ్య శర్మ, సెర్ప్ అడిషనల్ సీఈఓ ఆర్. శ్రీరాములు నాయుడు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.




# కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

**తెనాలి, అక్టోబర్, 19,(మనం న్యూస్):** జిల్లాలో కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందొబస్తు ఏర్పాటు చేశామని,తెనాలి పురపాలక ఎన్నికల కౌంటింగ్, సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలను జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ సోమవారం పరిశీలించారు. జె.ఎం.జె కళాశాల, నన్నపనేని వెంకటరావు ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్నికల కౌంటింగ్, సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలను ఏర్పాటు చేయుటకు గుర్తించడం జరిగిందని తెనాలి మున్సిపల్ కమిషనర్ జె. రామ అప్పల నాయుడు తెలిపారు. ఎన్నికల సామగ్రి పంపిణీ పక్కాగా జరగాలని ఆదేశించారు. వార్డుల వారీగా కౌంటర్లను ఏర్పాటు చేస్తూ సంబంధిత కౌంటర్లలో స్టాట్యూటరీ, నాన్ స్టాట్యూటరీ సామాగ్రిని ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలన్నారుప్రతి కౌంటర్ వద్ద తగినంత సిబ్బందిని ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. పంపిణీ కేంద్రంలో తాగునీరు, మరుగుదొడ్లు వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సూచించారు. వీటన్నింటిని ముందుగానే చెక్ లిస్ట్ ఆధారంగా పరిశీలించుకోవాలని తెలిపారు. పోలింగ్ నిర్వహణ అనంతరం సంబంధిత పోలింగ్ కేంద్రాల నుండి వచ్చే సామాగ్రి స్వీకరణ సైతం క్రమ పద్ధతిలో జరగాలని స్పష్టం చేశారు. ఎన్నికల స్వీకరణకు వార్డుల వారీగా కౌంటర్లు ఏర్పాటు చేసి, సిబ్బందిని నియమించాలని అన్నారు. స్టాట్యూటరీ, నాన్ స్టాట్యూటరీ, ఇతర సామగ్రి సేకరణ తదితర అంశాలను విభజించుకుంటూ ప్రతి అంశాన్ని పరిశీలించి స్వీకరించాలని ఆదేశించారు. సామాగ్రి పంపిణీ, స్వీకరణ సిబ్బందికి ముందుగానే శిక్షణ నిర్వహించాలని అన్నారు. కౌంటింగ్ కేంద్రాల్లో పటిష్ట భద్రతను ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. ప్రతి కేంద్రంలో కౌంటింగ్ ఏజెంట్లు ఉండుటకు, కౌంటింగ్ జరుగుటకు ఏర్పాట్లు పక్కాగా ఉండాలని అన్నారు. కౌంటింగ్ కేంద్రంలో బెంచీల ఏర్పాటు పర్యవేక్షణ జరగాలని చెప్పారు. సీసీ కెమెరాల ఏర్పాటు, రిటర్నింగ్ అధికారుల కూర్చునే ఏర్పాటు తదితర ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు. కౌంటింగ్ కేంద్రంలో ఎవరు ప్రవేశించవచ్చు, ఎవరు ప్రవేశించ రాదు వంటి అంశాల పట్ల స్పష్టమైన అవగాహన ఉండాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘ మార్గదర్శకాలను, నిబంధనలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రతీ ఒక్కరూ పక్కాగా పాటించాలని కోరారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలను గుర్తించినా, ఎన్నికలకు సంబంధించి ఏవైనా సందేహాలు లేదా ప్రశ్నలు ఉన్నా, వాటిపై ఫిర్యాదులు చేసేందుకు లేదా వివరాలు తెలుసుకునేందుకు 08632 234014 హెల్ప్డెస్క్/కాల్ సెంటర్ ఫోన్ నంబర్ను సంప్రదించవచ్చని చెప్పారు.

## ఎన్నికల వేళ మద్యం దుకాణాలు బంద్

ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా సజావుగా జరుపుటకు జిల్లా ఎన్నికల యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. పోలింగ్ ముగిసేందుకు నిర్ణయించిన గడువుకు ముందు ఉండే 48 గంటల కాలంలోను,ఓట్ల లెక్కింపు రోజున సంబంధిత పోలింగ్ పరిధిలోని ప్రాంతాల్లో అన్ని మద్యం దుకాణాలు, బార్లు, కల్లు దుకాణాలు పూర్తిగా మూసివేయాలని ఆదేశించారు. ఈ నిబంధనలను కచ్చితంగా అమలు చేసేలా రెవెన్యూ, ఎక్సైజ్, పోలీసు శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెనాలి రెవిన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీరమణి,జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.జ్యోతి బసు, తెనాలి ఎంపీటీసీ రిటర్నింగ్ అధికారి కే దుర్గాబాయి, తెనాలి డీ.యస్.పి. బి.జనార్ధనరావు, తహశీల్దార్ కె.వి.గోపాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.





# నా ఓటు ఏమైంది.. అధికారులు సమాధానం చెప్పాలి?

- నందిగామ లో ఓటర్ లిస్టు లో షేక్. సైదా ( బిజెపి సైదా )ఓటు గల్లంతు!
- ఎన్నికల కమిషన్ జోక్యం చేసుకోవాలని డిమాండ్.
- ఓటర్ లిస్టు లో తన పేరు లేదని అధికారులు తెలియజేయడం తో తీవ్ర ఆగ్రహం ఆవేదన వ్యక్తం చేసిన బిజెపి సైదా.

**నందిగామ,అక్టోబర్ 19,మనం న్యూస్:** ఎన్టీఆర్ జిల్ల నందిగామ పట్టణం లో బీజేపీ సైదాగా గుర్తింపు పొందిన షేక్ సైదా ఓటరు జాబితాలో తన ఓటు లేకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ స్వతంత్ర ఛైర్మన్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసేందుకు వెళ్లిన సమయంలో తేదీ 01 - 01 - 2026 కు ముందు ఉన్న ఓటరు జాబితా లో తన ఓటు లేదని ఎన్నికల అధికారులు చెప్పడంతో షాక్కు గురయ్యానని ఆయన తెలిపారు. ఈ విషయంపై ఆయన మీడియా సమావేశం నిర్వహించి తన ఆవేదనను వెల్లడించారు.ఈ సందర్భంగా షేక్ . సైదా మాట్లాడుతూ గత కొంతకాలంగా నందిగామ మున్సిపాలిటీ లోని 32 వార్డుల్లో పర్యటిస్తూ ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లు చేసుకున్నానని తెలిపారు. తన ఓటు వివరాలను సచివాలయ అధికారులను అడిగి ధ్రువీకరించుకున్నప్పుడు ఓటు ఉన్నట్లు చెప్పి



సంబంధిత పత్రాన్ని అందించారని పేర్కొన్నారు. ఆ పత్రాన్ని తీసుకుని నామినేషన్ దాఖలు చేసేందుకు బాబు జగజ్జీవన్ రామ్ హాల్కు వెళ్లగా, ఎన్నికల అధికారులు ఓటరు జాబితాలో తన పేరు లేదని చెప్పారని వివరించారు.

## 1984 నుంచి రాజకీయాల్లో ఉన్నాను

1984 నుంచి రాజకీయాల్లో ఉన్నానని, ఇప్పటివరకు జరిగిన ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించు కున్నానని షేక్ సైదా తెలిపారు. 1984లో వార్డు ఎన్నికల్లో గెలిచి తన సత్తా చాటానని, దేవినేని వెంకటరమణకు ఆ విజయాన్ని బహుమతిగా ఇచ్చిన సందర్భం కూడా ఉందని గుర్తుచేశారు. నందిగామ ఉప సర్పంచ్గా పనిచేసిన అనుభవం తనకు ఉందని పేర్కొన్నారు. 2024 ఎలక్షన్ లో కూడా నేను ఓటు హక్కు వినియోగించు కున్నాను. ప్రస్తుతం తన వయస్సు 78 సంవత్సరాలని, నందిగామ లోనే పుట్టి పెరిగిన తనకు ఓటు లేకపోవడం ఏమిటని ఆయన ప్రశ్నించారు ? సచివాలయ అధికారులు ఓటు ఉన్నట్లు పత్రం ఇచ్చినప్పుడు, ఎన్నికల జాబితాలో తన పేరు ఎందుకు లేదో సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## నా ఓటు గల్లంతు వెనుక కారణమేంటి?

నా ఓటు గల్లంతు కావడానికి కారణమేంటి? నా ఓటు ఎక్కడికి వెళ్లింది? అధికారుల నిర్లక్ష్యమా, మరేదైనా కారణమా అన్నది తేలాలి. నా సేవా కార్యక్రమాలను చూసి ప్రజలు నాకు ఓటు వేసే అవకాశం ఉందని భావిస్తున్న సమయంలో ఇలా జరగడం బాధాకరం అని షేక్ సైదా వ్యాఖ్యానించారు. తన ఓటు గల్లంతైన విషయంపై పోలీసులు కూడా స్పందించి, సంబంధిత అధికారులు విచారణ జరిపి వాస్తవాలను బయటపెట్టాలని కోరారు. ఎన్నికల సంఘం ఈ అంశంపై ప్రత్యేకంగా దృష్టి సారించి తనకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ఓటు చూపించకపోతే న్యాయపోరాటం

తక్షణమే తన ఓటు వివరాలను గుర్తించి, సమస్యను పరిష్కరించకపోతే నందిగామలోని ప్రభుత్వ కార్యాలయాల వద్ద న్యాయపోరాటం చేస్తానని షేక్ సైదా హెచ్చరించారు. తన ఓటు సమస్యపై స్పష్టత వచ్చే వరకు ఎన్నికల సంఘం తగిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే నందిగామ మున్సిపల్ ఎన్నికలను నిలిపివేయాలని కోరుతున్నట్లు తెలిపారు.

# దసరా మెగా కార్నివాల్ విజయవంతం చేయండి



**విజయవాడ, అక్టోబర్, 19,(మనం న్యూస్):** దసరా దేవి శరన్నవరాత్రులు ముగింపులో భాగంగా మెగా కార్నివాల్ ఉత్సవాల కార్యక్రమం ఏలూరు రోడ్డు లో జరగనుంది కావున ది. 20.10.2026 ట్రాఫిక్ మళ్లింపులు ది: 20.10.2026 తేదీన దసరా దేవి శరన్నవరాత్రులు 2026 ముగింపు ఉత్సవాల మెగా కార్నివాల్ కార్యక్రమం ఏలూరు రోడ్డు లో ఎస్.ఆర్.ఆర్ కాలేజీ నుండి చుట్టుగుంట సిగ్నల్ జంక్షన్ మీదుగా విశాలాంధ్ర రోడ్డులో ఇందిరాగాంధీ స్టేడియం వరకు జరుగు చున్నది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి మరియు నాయకులు మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొంటారు కావున విజయవాడ నగరములో ప్రయాణించే పలు వాహనముల రాకపోకలకు అసౌకర్యము కలుగకుండా ఉండేందుకు ఈ క్రింద సూచించిన ట్రాఫిక్ మళ్లింపులు చేయడం జరిగింది. అర్టీసి సిటి బస్సులు మళ్ళింపులు : ఉదయం 09.00 గంటల నుండి పాక్షికంగా మరియు మద్యాహ్నం 2 గంటల నుండి పూర్తిగా మళ్లించి రాత్రి 09.00 గంటల వరకు కొనసాగించబడుతుంది. 1. రామవరప్పాడు రింగ్ నుండి ఏలూర్ రోడ్డు లో వచ్చు అర్టీసి బస్ లు :

రామవరపాడు రింగ్ హా పడవలరేవు జంక్షన్ హా ్వాౕ బిఆర్టియస్ రోడ్డు హాద్ధబీ సీతన్నపేట గేట్ లెఫ్ట్ టర్న్ హా ఏలూరు లాకులు హానారాయణ స్వామి హొటల్ హా పాత కేశినేని ట్రావెల్స్ హాల్ఫ్ స్వర్ణ ప్యాలెస్ రైట్ టర్న్ హాపిసిఆర్ జంక్షన్ హాౕపిఎన్బియస్.

2. బస్ స్టాండ్ నుండి ఏలూర్ రోడ్డు లోకి వెళ్ళ వలసిన అర్టీసి బస్ లు :

( హా స్వర్ణ ప్యాలెస్ లెఫ్ట్ టర్న్ హా●●●బిబి● పాత కేశినేని ట్రావెల్స్ హా నారాయణ స్వామి హొటల్ హా ఏలూరు లాకులు హా సీతన్నపేట గేట్ రైట్ టర్న్ హాబిఅర్టీయస్ రోడ్డుహా పడవలరేవు జంక్షన్ హ్దఏశ్కౖ

రామవ్రపాడు రింగ్.

(లేదా)

(జీజీ) ఖ్లాఆఖి హ్ఫాజ్కఇఖజంక్షన్ హాభిఈ్క ఖ్షీఇ్గ జంక్షన్ హాలిఖి రోడ్డు హాళ్మీ బెంజ్ సర్కిల్ హా మహానాడు జంక్షన్ హా రామవరపాడు రింగ్. విజయవాడ నగరము లోని కార్ / బైక్ ఇతర వాహనములు మళ్ళింపులు : మద్యాహ్నం 2 గంటల నుండి 9 గంటల వరకు పూర్తిగా మళ్లించబడతాయి. ఏలూరు రోడ్డులో దీప్తి జంక్షన్ నుండి పడవలరేవు జంక్షన్ వరకు సాయంత్రం 2 గంటల నుండి 9 గంటల వరకు మెగా కార్నివాల్ కార్యక్రమం సందర్భంగా, ఏలూర్ రోడ్డు లో దీప్తి జంక్షన్ నుండి పడవలరేవు జంక్షన్ వరకు మరియు పడవలరేవు జంక్షన్ నుండి దీప్తి జంక్షన్ వైపునకు ఎటువంటి వాహనములు అనుమతించబడవు.కావున ది: 20.10.2026 తేదీన దసరా మెగా కార్నివాల్ కార్యక్రమం సందర్భముగా ట్రాఫిక్ అవాంతరాలు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకుగాను నగర ప్రజలందరు తమ వాహనాలను ఇతర ప్రత్యామ్నాయ మార్గాలలో వెళ్ళమని కోరుతూ పోలీసు శాఖకు సహకరించగలరని మనవి.

# డిల్లీలో సత్తా చాటిన తెలుగు అటగాడు రాజు

- **బరువు తగ్గేందుకు మొదలై... 'ప్రోక్యామ్ స్లామ్' విజేతగా నిలిచిన అథ్లెట్ గోవింద్ రాజు కొక్కిరిపాటి!.**
- **రన్నింగ్, సైక్లింగ్, మోడర్న్ పెంటాథ్లాన్లలో రికార్డుల స్పీడ్... ఒమన్ ఐరన్మ్యాన్, నేషనల్ గేమ్స్ లక్ష్యం!**

(న్యూఢిల్లీ ,మనం ప్రత్యేక ప్రతినిధి): ఏదైనా ఒక పనిని సరదాగా లేదా అవసరం కోసం మొదలుపెడితే... దానికి పట్టుదల తోడైతే ఎలాంటి అద్భుతాలు సాధించవచ్చో నిరూపిస్తున్నారు మన విజయవాడ అథ్లెట్ రాజు కె. సంవత్సర క్రితం కేవలం బరువు తగ్గడం కోసం కేజువల్గా రన్నింగ్, సైక్లింగ్ ప్రారంభించిన ఆయన, అనతికాలంలోనే దాన్ని ఒక క్రమశిక్షణతో కూడిన సాధనగా మార్చుకున్నారు. ఆ పట్టుదలే నేడు దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన 'ప్రోక్యామ్ స్లామ్' రన్నింగ్ ఛాలెంజ్ను విజయవంతంగా పూర్తి చేసేలా చేసింది.

## 'ప్రోక్యామ్ స్లామ్' పూర్తి!

దేశవ్యాప్తంగా ఎంతో క్రేజ్ ఉన్న ప్రోక్యామ్ ఇంటర్నేషనల్ వారి నాలుగు ప్రధాన మారథాన్ ఈవెంట్లను విజయవంతంగా పూర్తి చేసి ఈ ఘనత సాధించారు.

కోల్కతా (టాటా స్టీల్ వరల్ 25కె కోల్కతా): తేదీ: 21 డిసెంబర్ 2025 విభాగం: 25 కిలోమీటర్ల రన్ (సమయం: 02:25:16) ముంబై (టాటా ముంబై మారథాన్):తేదీ: 18 జనవరి 2026 విభాగం: ఫుల్ మారథాన్ - 42.195 కిలోమీటర్లు (సమయం: 05:13:41) బెంగళూరు (టిసిఎస్ వరల్ 10కె బెంగళూరు):తేదీ: 26 ఏప్రిల్ 2026 విభాగం: ఓపెన్ 10కె (సమయం: 00:51:59) ఢిల్లీ (వేదాంత ఢిల్లీ హాఫ్ మారథాన్):తేదీ: 18 అక్టోబర్ 2026 విభాగం: హాఫ్ మారథాన్ - 21.097 కిలోమీటర్లు (సమయం: 01:47:13) నిన్న జరిగిన ఢిల్లీ హాఫ్ మారథాన్లో 1 గంట 47 నిమిషాల వ్యవధిలోనే లక్ష్యాన్ని చేరుకుని, తన డ్రీమ్ 'ప్రోక్యామ్ స్లామ్'ను పూర్తి చేశారు.

## లదాఖ్ మారథాన్ పూర్తి... 'ఖార్దుంగ్ లా ఛాలెంజ్' కి క్వాలిఫై!

ఇటీవల సెప్టెంబర్లో ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన (సముద్ర మట్టానికి 11,150 అడుగుల ఎత్తు), అత్యంత సవాలుతో కూడిన లదాఖ్ మారథాన్ లో పాల్గొని, ఫుల్ మారథాన్ను 5 గంటల 48 నిమిషాల 30 సెకన్లలో విజయవంతంగా పూర్తి చేశారు. దీని ద్వారా 2027లో సముద్ర మట్టానికి ఏకంగా 17,618 అడుగుల ఎత్తులో జరగబోయే అత్యంత సాహసపేతమైన 72 కిలోమీటర్ల 'ఖార్దుంగ్ లా ఛాలెంజ్' కు అర్హత (క్వాలిఫై) సాధించడం విశేషం.

## ఒకే నెలలో 'సూపర్ రాండోనర్' (ఎస్ఆర్ టైటిల్)!

సుదీర్ఘ సైక్లింగ్ రైడ్స్ అయిన 'బ్రేవెట్స్' (బిఆర్ఎమ్స్) లోనూ అథ్లెట్ రాజు కె తన సత్తా చాటారు. సాధారణంగా ఒక సీజన్లో పూర్తి చేసే 200 కిమీ, 300 కిమీ, 400 కిమీ, మరియు 600 కిమీ రైడ్లను కేవలం ఒకే ఒక్క నెలలో (ఫిబ్రవరి 2026) పూర్తి చేసి 'సూపర్ రాండోనర్' (ఎస్ఆర్) టైటిల్ను కైవసం చేసుకున్నారు.




## మోడర్న్ పెంటాథ్లాన్ నేషనల్స్

మారథాన్, సైక్లింగ్లతో పాటు 'మోడర్న్ పెంటాథ్లాన్' క్రీడలోనూ రాణిస్తున్నారు. రాష్ట్రస్థాయి పోటీలలో 2 పతకాలు సాధించడమే కాకుండా, గుజరాత్లో జరిగిన జాతీయ పోటీలలో ఆంధ్రప్రదేశ్ తరపున ప్రాతినిధ్యం వహించారు.

## ముందున్న లక్ష్యాలు: ఒమన్ ఐరన్మ్యాన్ 2027 నేషనల్ గేమ్స్!

ప్రస్తుతం ఆయన డిసెంబర్లో ఒమన్ (మస్కట్) లో జరగనున్న 'ఐరన్మ్యాన్' పోటీల కోసం 'ట్రైమెట్రిక్స్' కోచ్ డాక్టర్ రుషిల్ మార్గదర్శకత్వంలో శిక్షణ పొందుతూ,

అలాగే 2027లో మేఘాలయలో జరగనున్న 'నేషనల్ గేమ్స్' కోసం మోడర్న్ పెంటాథ్లాన్ నేషనల్ మెడలిస్ట్ ప్రేమ్ చంద్ అల్లాడి గారి తర్ఫీదులో కఠినమైన సాధన చేస్తున్నారు. స్వయంగా తాను కూడా నేషనల్ గేమ్స్కు ప్రిపేర్ అవుతూ, అథ్లెట్ రాజు కె ని కూడా మెడలిస్టా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రేమ్ చంద్ అల్లాడి ప్రత్యేక కోచింగ్ అందిస్తున్నారు.

## 'అలపునకు స్వస్తి చెప్పి ముందుకు అడుగు వేస్తే ఏ లక్ష్యమైనా సాధ్యమే!'

'ఆరంభంలో బరువు తగ్గడమే లక్ష్యంగా మైదానంలోకి దిగాను. కానీ క్రమంగా ఫిట్నెస్పై ఇష్టం ఒక మంచి అలవాటుగా మారింది. మన రాష్ట్రానికి జాతీయ స్థాయిలో పతకం అందించడమే నా తదుపరి లక్ష్యం' అని అథ్లెట్ రాజు కె పేర్కొన్నారు.నేటి యువతకు ప్రేరణగా నిలుస్తూ ముందుకు సాగుతున్న అథ్లెట్ రాజు కె కు పలువువు హృదయపూర్వక అభినందనల వెల్లువలు కురిపిస్తున్నారు.మరెన్నో గొప్ప విజయాలు అందుకోవాలని అకాంక్షించారు.